## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు బెంజమిన్ నేతన్యాహు ప్రభుత్వం ట్రంప్‌కు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చింది.వచ్చే సంవత్సరం నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును ప్రతిపాదిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రజాప్రతినిధులు ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గాను లేచి నిలబడి రెండున్నర నిమిషాల పాటు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ ఒహనా మాట్లాడుతూ, బందీల విడుదలకు ట్రంప్ కృషి చేశారని కొనియాడారు..

## మీరు చాలా అందంగా ఉన్నారు.. మెలోనీతో డొనాల్డ్ ట్రంప్

వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఓ అంతర్జాతీయ కార్యక్రమంలో ఇతర దేశాధినేతల సమక్షంలో మెలోనీ అందాన్ని ఆయన బహిరంగంగా ప్రశంసించారు.ఈజిప్టులో జరిగిన ఓ శాంతి ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి ట్రంప్, మెలోనీ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "నిజానికి ఇలాంటి మాటలు చెప్పడానికి నాకు అనుమతి లేదు. బహుశా ఇలా మాట్లాడితే నా రాజకీయ జీవితం కూడా ముగిసిపోవచ్చు. అయినా సరే నేను ఆ అవకాశాన్ని తీసుకుంటున్నాను" అని అన్నారు. అనంతరం మెలోనీ వైపు చూస్తూ, "మిమ్మల్ని అందంగా ఉన్నారని పిలవడంలో మీకు ఎలాంటి అభ్యంతరం లేదు కదా? ఎందుకంటే మీరు నిజంగానే అలా ఉన్నారు" అని పేర్కొన్నారు.

## ఆఫ్ఘనిస్థాన్‌తో అన్ని బంధాలు కట్ చేసుకున్నట్టు పాకిస్థాన్ ప్రకటన

ప్రకటన చేసింది. ఇరు దేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమైన నేపథ్యంలో పాక్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో మాట్లాడిన పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొందని, శత్రుత్వం ముదిరిందని స్పష్టం చేశారు. "ఇప్పటికిప్పుడు ఆఫ్ఘనిస్థాన్‌తో మాకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంబంధాలు లేవు" అని ఆయన తేల్చిచెప్పారు. బెదిరింపులు కొనసాగుతుండగా చర్చలు జరపడం సరైంది కాదని, ఉగ్రవాద ముప్పుపై చర్యలు తీసుకున్న తర్వాతే చర్చలకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తమ సైన్యం జరిపిన దాడులను ఆసిఫ్ పూర్తిగా సమర్థించారు. తమపై జరిగిన దాడికి ప్రతిదాడి చేయడం సహజమని అన్నారు. తాము సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకోలేదని, కేవలం ఉగ్రవాదుల రహస్య స్థావరాలపైనే దాడులు చేశామని వివరించారు. ఆఫ్ఘనిస్థాన్ గడ్డపై నుంచి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) లాంటి అనేక ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## కారుకూతలు కూస్తే తోలు తీస్తాం

అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్ధన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్‌కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు.కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలిపారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## చంద్రబాబు కమీషన్ల దందాపై మల్లాది విష్ణు ఆగ్రహం

దందా దాగి ఉందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎంతో గొప్పగా ప్రారంభించిన సీఆర్‌డీఏ భవన నిర్మాణ వ్యయాన్ని చూస్తేనే ఎంత భారీ అవినీతి దీనిలో ఉందో అర్థమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏకంగా చదరపు అడుగు రూ.11,0002.64 చొప్పున దాదాపు రూ.338.14 కోట్లతో సీఆర్‌డీఏ భవనాన్ని నిర్మించారని, దేశంలోని అత్యంత ఖరీదైన నగరాలుగా ఉన్న బెంగుళూరు, ముంబై వంటి చోట్ల, స్టార్ హోటళ్ళే చదరపు అడుగు గరిష్టంగా రూ.4500లకే నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. అంచనాలను పెంచడం, అందులో తమ వంతు ముడుపులను అందుకోవడం సీఎం చంద్రబాబుకు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...సీఆర్‌డీఏ నూతన భవనం గురించి చెప్పుకోవాలంటే... అప్పుచేసి పప్పు కూడు, జనానికి క్షవరం. రెట్టింపునకు మించి నిర్మాణ వ్యయం. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సీఎం చంద్రబాబు చేస్తున్నారేందుకు ఈ సీఆర్‌డీఏ భవనమే పెద్ద ఉదాహరణ. తొలిగా హెచ్‌ఓడి పేరుతో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు ఈ భవనం నుంచే పనిచేస్తాయని చెబుతున్నారు. సీఆర్డీఏ భవనంలో ఏ విభాగాలు పనిచేస్తాయి, అందులో ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు, ప్రస్తుతం వందల కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారంటే సరైన సమాధానం లేదు. రాజుల సొమ్ము రాళ్ళ పాలు అనే సామెతను తలపించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

## పార్టీ నేతలకు బీజేపీ స్టేట్ చీఫ్ సీరియస్ వార్నింగ్..

బీజేపీ స్టేట్ చీఫ్ రామ్‌చందర్ రావు వార్నింగ్ ఇచ్చారు.టికెట్ల పంపిణీ హస్తిన పెద్దలు చూసుకుంటారని ఇష్టానుసారంగా మీడియా ముందు వ్యాఖ్యలు చేయవద్దని రామ్‌చందర్ రావు హెచ్చరించారు. ఆయన దిక్కరించే నేతలకు లేఖ పంపారు. పార్టీ మీద ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, పార్టీ లైన్ దాటి మాట్లాడితే చర్యలు తప్పవంటూ లేఖలో పేర్కొన్నారు.ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం సొంత అజెండాతో మాట్లాడొద్దు అంటూ ఘాటుగా స్పందించారు. హైకమాండ్?ఏ నిర్ణయం తీసుకున్న అందరూ కట్టుబడి ఉండాలని, ఉప ఎన్నికల్లో కొత్త నాయకులు పేర్లు ప్రచారం చేసినట్లు తమ దృష్టికి వస్తే వేటు తప్పదన్నారు. స్థానిక ఎన్నికలను రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని, అభ్యర్థుల ఎంపిక కు సంబంధించినవి ఆయా జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ బాధ్యులు చూసుకుంటారని ఇతర నియోజకవర్గాలకు చెందిన నాయకులు తానే గొప్పని చెప్పడం మానుకోవాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. తాజాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన కామెంట్లపై కాంగ్రెస్?ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని, తెలంగాణను బుల్డోజర్లతో విధ్వంసం చేసిన కారు వద్దని ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎలాగ గెలిపించారో, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు అలా తమ పార్టీని గెలిపిస్తారని కామెంట్ చేశారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలోనూ.. అసలు ఉనికిలోనే లేదన్నారు. వాళ్లు ఇంకా గెలుస్తామన్న భ్రమల్లోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. మీరు, మీ బామ్మర్ది సెంటిమెంట్‌తో ఎంత చేసినా ఉపయోగం లేదని అద్దంకి దయాకర్ తీవ్రంగా విమర్శించారు.

## వారికి నో డీసీసీ చాన్స్: మీనాక్షి నటరాజన్

ప్రస్తుతం డీసీసీలుగా పని చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లో రెండోసారి అవకాశం లేదని ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ లో డీసీసీల ఎంపిక కోసం కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో ఇవాళ డీసీసీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్ , మహేష్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు డీసీసీ అధ్యక్షులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ కేసీ వేణుగోపాల్ ఆదేశాలను వారికి తెలియజేశారు. డీసీసీ అధ్యక్షులుగా దరఖాస్తులు చేసుకునే వారు కనీసం 5 ఏళ్ల పాటు నిరంతరంగా పార్టీలో క్రమశిక్షణతో పని చేసి ఉండాలని అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులే తొలగిస్తారని వెల్లడించారు.పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల దగ్గర బంధువులకు కూడా అవకాశాలు లేవని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. డీసీసీల ఎంపిక కోసం అధిష్టానం పంపించిన ఏఐసీసీ పరిశీలకులతో ఏ నాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

## పేదవాడి ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం: ఎంపీ కేశినేని

గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపై ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని (%ఫీూ ఖవంఱఅవఅఱ జష్ట్రఱఅఅఱ%) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని.. తాము ఊహించిన దానికన్నా డాక్టర్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నారన్నారు. పెద్దపెద్ద హాస్పిటల్స్‌లో అవ్వని ఆపరేషన్స్ ప్రభుత్వ హాస్పిటల్లో చేసి కేసులు సాల్వ్ చేస్తున్నారని తెలిపారు.వైద్యులు కొన్ని రిక్వైర్మెంట్స్ అడిగారని.. వాటిని త్వరలోనే వాళ్లకు అందజేస్తామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. త్వరలో కన్స్ట్రక్షన్ రెడీ అయిపోతే మరిన్ని అధునాతన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పేదవాడి కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపీ కేశినేని చిన్ని హామీ ఇచ్చారు.

# విశాఖలో గూగుల్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు

కాగా ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్, కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఇతర మంత్రులు, ఎంపీలు, కీలక అధికారులు పాల్గొన్నారు. తాజా ఒప్పందం మేరకు గూగుల్ వచ్చే పదేళ్లలో ఏపీలో రూ. 80,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది.గూగుల్ తో ఒప్పందం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. "ఇది మనందరికీ చాలా శుభప్రదమైన, సంతోషకరమైన రోజు. ముందుగా ప్రధాన మంత్రికి ధన్యవాదాలు తెలపాలని, ప్రధాని మోడీ నే దీనిని సాధ్యం చేశారు. గూగుల్ సృజనాత్మకత, వేగం చాలా ముఖ్యమైనవి. నేను మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చాను. ఈ రోజు గూగుల్ ను విశాఖకు తీసుకురావడం సంతోషంగా ఉంది. దీంతో అనేక మంది పారిశ్రామిక వేత్తలు విశాఖ వైపు ఆసక్తిగా చూస్తున్నారని స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి అని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం ఢిల్లీలో ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరయ్యారు.ఈ ఒప్పందం ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.88,628 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. 'గూగుల్ ఏఐ హబ్' పేరుతో ఏర్పాటయ్యే ఈ కేంద్రం, భారతదేశంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధస్సు కేంద్రంగా నిలవనుంది. అమెరికా వెలుపల గూగుల్ నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే తదితరులు పాల్గొన్నారు.ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం లభించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028-2032 మధ్య కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు అదనంగా సమకూరవచ్చని భావిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ డేటా సెంటర్ రాకతో విశాఖ నగరం పూర్తిస్థాయి 'ఏఐ సిటీ'గా రూపాంతరం చెందనుంది.గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలే ఈ ఒప్పందానికి పునాది వేశాయి. ఈ డేటా సెంటర్‌తో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేషన్స్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా రాష్ట్రానికి పన్నుల రూపంలో కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.ములకలచెరువు నకిలీ మద్యం కేసులో అనూహ్యంగా వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి వచ్చింది.కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న జనార్దన్ రావు సోషల్ మీడియా వేదికగా ఓ సంచలన వీడియోను విడుదల చేశాడు. ఆ వీడియోలో అతడు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని వాంగ్మూలం ఇచ్చాడు. ఈ క్రమంలోనే మొత్తం ఎపిసోడ్‌పై తాజాగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఇవాళ ఆయన ఢిల్లీలో పార్టీ ఎంపీలతో సమావేశంలో మాట్లాడుతూ.. వివేకానంద రెడ్డి హత్య తరహాలోనే నకిలీ మద్యం కేసును తీసుకొచ్చారని కామెంట్ చేశారు. క్రిమినల్ మాస్టర్ మైండ్‌కు జగన్ ఉదాహరణ అని అన్నారు. నేరాలు, ఘోరాలతో రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. వైసీపీ క్రిమినల్ కార్యాకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. దర్యాప్తు చేస్తున్నా కొద్దీ నిజాలు బయటపడుతున్నాయని అన్నారు. వాళ్ల నేరాలను టీడీపీ పై నెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు పక్కా.. మెజార్టీనే మిగిలి ఉంది

కాంగ్రెస్ పార్టీకి, ప్రజల మేలు కాంక్షించే కారు పార్టీకి మధ్యే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ కావాలో, హైడ్రా పేరుతో సామాన్య ప్రజల ఇళ్లను కూల్చేయడమే ఎజెండాగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు సెగ తగిలేలా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇవ్వాలని కోరారు. రహమత్‌నగర్ డివిజన్ క్వారీ మైదానంలో సోమవారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నగరాన్ని 'హైడ్రా'బాద్‌గా మార్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధిని దెబ్బతీసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఓట్‌చోరీ అంటుంటే.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ పార్టీయే ఓట్‌చోరీకి పాల్పడిందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో 20 వేల దొంగ ఓట్లను చేర్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తల కసి, పట్టుదల, తపన పార్టీ విజయానికి నాంది కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నవారు సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టరాని తిట్లు తిడుతున్నారు. ధోకా తిన్న తెలంగాణకు ఇవాళ మోకా వచ్చింది. ప్రతి ఇంటికి వెళ్లి నిజం చెప్పాలి. గులాబీ జెండా రెపరెపలాడాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరినీ కలిసి బాకీ కార్డులు పంచాలి'అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ వృద్ధులకు రూ.48 వేలు, పెళ్లి అయిన ఆడబిడ్డలకు తులం బంగారం, మహాలక్ష్మి కింద మహిళలకు రూ.40 వేల చొప్పున బాకీ ఉందని అన్నారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా ఇవ్వడం లేదని కేటీఆర్ ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అందులో కనీసం 5 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లు మొదలుకొని బస్ డ్రైవర్ల వరకు అందరి చూపు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల వైపే ఉందని కేటీఆర్ అన్నారు. 'ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డులు పెడతామన్నారు. ఇంతవరకు అతీగతీ లేదు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూలగొట్టడమా? ఎంతో మంది నిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయి. కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని, ప్రజలు తనకే ఓట్లు వేస్తారని సీఎం రేవంత్ అనుకుంటారు'అని కేటీఆర్ పేర్కొన్నారు. గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని, ఇంత దివాళాకోరు సీఎంను ఎక్కడా చూడలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖాన వైద్యులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. 'అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారు. ఏళ్లు గడుస్తున్నా నెరవేర్చలేదు. ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమే. భారీ మెజారిటీ కోసమే మేమంతా ప్రయత్నం చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన దివంగత మాగంటి గోపీనాథ్.. నియోజకవర్గ అభివృద్ధితో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఆయన ఆశయాలు నెరవేర్చాలన్నా, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి'అని హరీశ్‌రావు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, నేతలు వద్దిరాజు రవిచంద్ర, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కౌశిక్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ముఠా గోపాల్, మల్లారెడ్డి, వివేకానంద్‌గౌడ్, సుధీర్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, దాసోజు శ్రవణ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రెడ్యానాయక్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, దాస్యం విజయ్ భాస్కర్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్పీఆర్ హిల్స్‌లో సోమవారం నిర్వహించిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి, దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆమె ప్రసంగిస్తున్న సమయంలో తన భర్తను తలుచుకుని కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఒక్కసారిగా వేదికపై ఉన్న నాయకులు మౌనంగా ఉండిపోయారు. పక్కనే ఉన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సునీతను ఓదార్చారు. మీ అందరి పట్టుదల ఉత్సాహం చూస్తుంటే గెలుపు మనదే. మాగంటి కుటుంబానికి అండగా మనమందరం ఉందాం వారిని గెలిపించుకుందాం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ , ఎస్పీ ఆర్ హిల్స్ గ్రౌండ్ లో బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు లు హాజరయ్యారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ... ఒకప్పుడు తెలంగాణ అంటే పరిశ్రమలకు నిలయం అని, నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని, నవంబర్ లో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు అవుతాయి. ఉప ఎన్నికల్లో మాగంటి సునీత ని గెలిపించుకునే బాధ్యత మనందరిది అన్నారు.అనంతరం మాగంటి సునీత మాట్లాడుతూ.. ఇంత మందిని నా కుటుంబ సభ్యులుగా పరిచయం చేసి మనతో గోపన్న లేకపోవడం బాధాకరం. నా జూబ్లీహిల్స్ ప్రజలను ఏనాడు వదలకుండా వారితోనే గోపన్న ఉన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించాలని జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ప్రజలను కోరారు. 11 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో దివంగత నేత మాగంటి గోపీనాథ్ అనేక అభివృద్ధి పనులు, ప్రజలకు సేవ చేశారు. వారు ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం బాధాకరం. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ లో ఇన్చార్జీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారుఓట్ల చోరీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు.

# లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా?

మాజీ మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. తనపై వచ్చిన ఆరోపణలపై లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని.. మరి చంద్రబాబు, లోకేశ్‌లు కూడా సిద్ధమా.. అని సవాల్ విసిరారు. ఇబ్రహీంపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో నిందితుడు అద్దేపల్లి జనార్ధన్‌రావుతో తన పేరు చెప్పించడం ద్వారా చంద్రబాబు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుఅసలు ఈ కేసులో కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్, యాక్షన్ అంతా చంద్రబాబేనని స్పష్టం చేశారు. 'వారం రోజులుగా నకిలీ మద్యం కేసులో సీబీఐ విచారణ చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కానీ సీఎం చంద్రబాబు మాత్రం సిట్ విచారణకు ఆదేశించారు. బాబు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్.. అనేలా సాగేది విచారణ కాదు. నకిలీ మద్యం రాకెట్ బట్టబయలు కావడంతో దిక్కుతోచక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపారు. ఇందులో భాగంగానే నా పేరు తీసుకొచ్చారు. ఈ కేసులో నా పాత్ర ఉంటే నేను ఏ శిక్షకైనా సిద్ధమే' అని తెలిపారు. ఈ సందర్భంగా జోగి రమేష్ ఇంకా ఏమన్నారంటే.. 'నకిలీ లిక్కర్ కేసులో నా ప్రమేయం లేదని నేను దైవసాక్షిగా ప్రమాణం చేస్తాను. నేను నా భార్యా బిడ్డలతో వస్తాను. చంద్రబాబు, లోకేశ్‌లకు దమ్ముంటే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధికి వచ్చి ప్రమాణం చేయగలరా? పోనీ విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేస్తారా? ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా? కల్తీ మద్యం కేసుతో నాకు ఏ రకమైన సంబంధం లేదు. నారా వారి సారాను రాష్ట్రంలో ఏరులై పారిస్తున్నారు. ప్రతి మద్యం షాపులో, బెల్టు షాపుల్లో.. చివరకు ఇంటింటికీ రేషన్ పంపిణీలా నకిలీ మద్యాన్ని పంపిస్తున్నారు.ఇదంతా బయట పడటంతో డైవర్షన్ కోసం జనార్దన్‌తో వీడియో విడుదల చేయించారు. వాస్తవానికి రిమాండ్ రిపోర్టులో నా పేరు ఎక్కడా లేదు. అయినా పోలీసు కస్టడీలో ఉన్న అతనితో నా పేరు చెప్పించడం ద్వారా అత్యంత దిగజారుడు రాజకీయాలకు దిగారు. మీ దుర్మార్గాలను ఎండగడుతున్నానన్న అక్కసుతో ఈ కేసులో నన్ను అక్రమంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు దుష్ట ప్రయత్నం రాష్ట్ర ప్రజలకు అర్థమవుతోంది.గతంలో చంద్రబాబు ఇంటి దగ్గరకు నేను ప్రశ్నించడానికి బయలుదేరానని, కూటమి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిరోజూ నన్ను ఏదో ఒక కేసులో అరెస్టు చేస్తామని బెదిరిస్తూనే ఉన్నారు. నెలో రెండు నెలలో నన్ను జైలులో పెట్టి మీ క్షణికానందం తీర్చుకున్నంత మాత్రాన ప్రజలు మిమ్మల్ని వదిలిపెట్టరు. లోకేశ్.. ఎల్లకాలం అధికారంలో ఉంటామని భ్రమల్లో ఉండొద్దు. మీరు సీటు ఇచ్చి తంబళ్లపల్లెలో పోటీకి నిలబెట్టిన జయచంద్రారెడ్డే కల్తీ మద్యానికి ఆద్యుడు. ఒక తప్పుడు వీడియోను సృష్టించి, నన్ను జైల్లో పెట్టడం ద్వారా మీ రాక్షసానందం తీరవచ్చు. కానీ రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవన్న విషయాన్ని గుర్తు పెట్టుకోండి. దమ్ముంటే ధైర్యంగా నేరుగా ఎదుర్కోండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు.. భయపడేదీ లేదు. మీ దుర్మార్గాలను ఎండగడుతూనే ఉంటాం. 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న చంద్రబాబు అత్యంత చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. మీ రెడ్ బుక్‌కు ఫైర్ పుట్టించడం ఖాయం. దమ్ముంటే నా సవాలుకు స్పందించండి.కల్తీ లిక్కర్ స్కామ్‌లో అక్రమ మద్యం నిల్వలను స్వయంగా నేను మీడియాకు.. 'ఇదే నారా వారి సారా' అని చూపిస్తే, ఈ కేసులో నిందితుడైన జనార్దన్‌ను అడ్డుపెట్టుకుని నా పేరు మీద వీడియో విడుదల చేయించారు.

# పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.: శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, దశల వారీగా అభివృద్ధి ప్రణాళికలపై సమగ్ర సమీక్షించనున్నారు. శ్రీశైలం ఆలయం పరిసర ప్రాంతాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు, క్షేత్ర అభివృద్ధి కోసం అటవీ శాఖ అభ్యంతరాలు తదితర అంశాలు, విస్తరణపై చర్చించనున్నారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, అటవీ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.శ్రీశైలం అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌లో రహదారులు, వసతి గృహాలు, పార్కింగ్, భక్తుల సౌకర్యాలు, పర్యాటక మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ, అటవీ శాఖ అనుమతులపై సమగ్ర సమీక్షించనున్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలతో భవిష్యత్తులో శ్రీశైల క్షేత్ర మాస్టర్ ప్లాన్‌పై దృష్టి సారించారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారల దర్శనానికి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రానున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన సమగ్ర సమాచార నివేదికను సమర్పించాలని అధికారులు యోచిస్తున్నారు. ప్రయత్నాలకు భారత్ మద్దతుగా నిలుస్తుందని ప్రకటించారు. 'రెండేళ్లకు పైగా నిర్బంధంలో ఉన్న బందీలందరి విడుదలను స్వాగతిస్తున్నాం. వారి స్వేచ్ఛ వారి కుటుంబాల ధైర్యానికి, అధ్యక్షుడు ట్రంప్ తీవ్రమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ బలమైన సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది'అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నాలకు తాము తోడుగా ఉంటామన్నారు. వాణిజ్యం, అరుదైన ఖనిజాలు, ఇంధన రంగాల్లో సహకారం బలోపేతానికి భారత్, కెనడాలు రోడ్ మ్యాప్ ఖరారు చేసుకున్నాయి. కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో చర్చలు జరిపారు. 2023లో సిక్కు ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యానంతరం రెండు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించుకోవడమే లక్ష్యంగా ఆమె భారత్‌కు రావడం తెల్సిందే. రెండు దేశాల వ్యూహాత్మక ప్రాముఖ్యతలు, ప్రపంచ ఆర్థిక పరిణామాల ఆధారంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో సాధ్యమైనంత త్వరగా మంత్రుల స్థాయి చర్చలు ప్రారంభించాలని జై శంకర్, అనితా ఆనంద్ నిర్ణయించారు. ఈ సందర్భంగా కెనడా గడ్డపై ఖలిస్తానీ వేర్పాటు వాదులు సాగిస్తున్న కార్యకలాపాలపై జై శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు పక్షాలు పరస్పర ఆందోళనలు, సున్నితమైన అంశాలపై నిర్మాణాత్మక, సమతుల్య భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారు.

# ఇది దళితుల సమస్య.

ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానాలో పూరన్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరన్ కుమార్ మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదని, ఇది దళితుల సమస్య అని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఆయనపై ప్రణాళికాబద్ధంగా వివక్ష చూపిందని, ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీసి కెరీర్‌ను నాశనం చేసిందని రాహుల్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిష్పక్షపాత విచారణ జరిపించడంలో సీఎం సైనీ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.చనిపోయిన తర్వాత కూడా తన భర్తకు సరైన గౌరవం దక్కలేదని పూరన్ కుమార్ భార్య తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఈ నెల 7న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగుతోంది.

అఖండ భూమి
బుధవారం 15-10-2025

# 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి.

సూర్యాపేట జిల్లా మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమం లు చేపట్టాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు




**సూర్యాపేట, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని రంగాలలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో, శాసనమండలిలో అన్ని పార్టీల మద్దతుతో ఏకగ్రీవ తీర్మానం జరిపి 9 జీవో తీసి గవర్నర్ కి ఆమోదించడానికి పంపిన బిల్లుని ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవడం దుర్మార్గం అని అన్నారు. చట్టసభల్లో ఆమోదించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రిజర్వేషన్ అమలు అయితే తమ రాజకీయ భవిష్యత్తుకే ప్రమాదం అని భావించి ప్రజల మధ్య డ్రామాలు ప్రదర్శించి బిల్లును ఆమోదించకుండా కోర్టుల ద్వారా అడ్డుకోవాలని ప్రయత్నిస్తే బీసీల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులంతా వారిపై ఉన్న నాయకత్వానికి భయపడి బీసీ 42% బిల్లుని అడ్డుకుంటే భవిష్యత్తు తరాలు క్షమించారని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి వారి నాయకత్వంపై ఒత్తిడి తెచ్చి బిల్లును ఆమోదింప చేయాలని వారికి హితువు పలికారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు 42%ను ఆమోదించాలని అన్ని మండల, కేంద్రాలల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే గురువారం జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి అన్ని వర్గాల బీసీ సంఘాలు మద్దతు తెలిపి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి భూరా వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతల మల్లేశ్వరి పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమము విజయవంతం చేయాలి

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య



**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మెదక్ జిల్లా వ్యాప్తంగా 152524 పశువులు ఉండగా అందులో 48,909 ఆవు జాతి గేదెలు ఉండగా,103615 గేదె జాతి పశువులు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది 46 బృందాలుగా ఏర్పడి వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ..ఈ నెల 15 తేదీ నుండి వచ్చే వచ్చేనెల 14 తారీకు వరకు మెదక్ జిల్లాలో అన్ని గ్రామాల్లో జరిగే పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గోజాతి, గేదె జాతి పశువులు కలిగిన రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు నెలల పైబడిన గోజాతి, గేదజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా పశువుల సురక్షితంగా ఉంటాయన్నారు

# ప్రెస్ నోట్ వరి పంటలో చిరుసంచుల రకాల పరిశీలన




**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు అందోలు మండలంలో గల సంగుపేట్ గ్రామంలో వరి చిరుసంచుల రకాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం(ఏరువాక కేంద్రం) ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.కే.అరుణ , మరియు డా.ఎ . నిర్మల రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా . వరి పంటలో ప్రస్తుతం చిరు సంచుల ప్రయోగ దశలో ఉన్న కునారం పరిశోధన స్థానం నుండి %ఖచీవీ% - 12472 అనే వరి రకం పరిశీలించారు ,ఈ యొక్క రకం సన్నగా ఉండును, అలాగే దీర్ఘ కాలములో కోతకు వచ్చును మరియు ఈ రకం వానాకాలంకు అనువైన రకం అని, దిగుబడి 26- 30 క్వింటాళ్ళు వచ్చును అని రైతుకు వివరించారు.వ్యవసాయ పరిశోధన స్థానం కంపసాగర్ నుండి %ఖూూ% -10329 అనే రకం దొడ్డు గింజ రకం ఈ రకం 2వ సంవత్సరం ప్రయోగంలో ఉంది, పంట కాలం 120 రోజులు కలిగి ఉండును అని శాస్త్రవేత్తలు రైతుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, ఆనందం మరియు యంగ్ ప్రొఫెషనల్ - 1 కే.ఆకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# వారానికి మూడు సదరం క్యాంపులు : పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు.

సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానం లో నిర్వహించాలి






**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** సదరం క్యాంపులు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదుచేసి ధ్రువపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు . సదరం క్యాంప్ కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు. సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటివరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.ఈ నెలలో 14,16,18 21, 23, 25,28,30 తేదీల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటుచేసి పెండెన్సు ని పూర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు . ఇంకా పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి, పూర్తిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి ,డి డబ్ల్యూ ఓ లలితా కుమారి . డి ఏం %ఆ%హెచ్ ఓ నాగనిర్మల , జి జి హెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలలో క్రీడా మైదానం ఏర్పాటు కు కృషి: పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.







**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడ మైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు . కళాశాల ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం (స్పోర్ట్స్ గ్రౌండ్) ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు . మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో పర్యటించారు . ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ) జి జి హెచ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలిసి కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటుకు కొరకు అవసరమైన స్థలం సర్దుబాటు మార్గాలపై సమీక్షించారు. . కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసం,పెంపొందుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్ కోర్టులు , వాలీబాల్ కోర్ట్ , త్రోబాల్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్ట్ బ్యాడ్మింటన్ , వంటి క్రీడలకు అనువైన మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్ రూపకల్పన చేయాలని జిల్లా క్రీడా అధికారి ఖాసీం భెగ్ కు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింలు , రవికుమార్ ,జి జి హెచ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు...డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యలతో భేటీ అవ్వాలి

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష మెదక్ నిర్వహించిన డిప్యూటీ సిఎం.










**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యలు వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం లేదా విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నుంచి విద్యార్థులను బయటికి పంపడానికి వీలు లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యలతో సమావేశమై పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను అవమానించినట్లు ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. తరగతి గదిలో నుంచి పిల్లలను బయటకు పంపిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ జాబితాను కలెక్టర్ల సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, అక్కడ ఉన్న వసతులను సైతం పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదు అనే కండిషన్ ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడం రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కును నివారించడమేనని దీనిని తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే ట్రాన్స్ ఫర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని , పాఠశాలలు చేస్తున్న ఇబ్బందుల కారణంగా పిల్లలు వెళ్లడం లేదని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల పిల్లలు ధర్నా చేసే పరిస్థితి ఉందని, దీనిని కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే నివారించాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యలతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి,, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఏ.పి. జె. అబ్దుల్ కలాం జయంతి...





ఆయన అడుగు జాడల్లో యువత కొనసాగలి:

కవి లెక్చరర్ వైద్య.శేషారావు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆయన ప్రతి అడుగు ఆలోచన భారత దేశాన్ని 2020 వర కు అన్ని రంగాలలో అభివృద్ధిని ఆకాంక్షించారు. మరియు ప్రయత్నించారు.అది నిజం అయిందా అంటే కొంత సందే హం తప్పదు.అవుల్ పకీర్ జైనులొద్దిన్ అబ్దుల్ కలామ్. ఆయన ఒక పడవ నడిపే తండ్రి, తల్లి సాధారణ పేద ఉమ్మడి కుటుంబం లో పుట్టి తండ్రి కి సహాయంగా పేపర్ బాయ్ గా పనిచేసిన కష్ట జీవి. తల్లి తను చిన్న కొడుకు చదువు కోవడం తో కొంచం ఎక్కువ అన్నం పెట్టేది.మొదట్లో తిరు చిరాపల్లి లో ఎం.ఎస్సి ఫిజిక్స్ పూర్తి చేసిన ఆయనకు సంతృప్తి లేదు.మద్రాస్ యూనివర్సిటీ లో "ఏరో నాటికల్ స్పేస్ ఇంజినీర్ "పూర్తి చేసినారు.ఇస్రో లో శాస్త్ర వేత్తగా చేరి అనేక పరిశోధనలకు ఆద్యుడు గా మరినారు. పి.ఎస్.ఎల్.వి, ఎస్.ఎల్.వి 3 లాంటి స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణుల తయారీ లోకీలకపాత్రవహించారు.1998 లో పోక్రన్ అణు పరీక్షల నిర్వహణలో బాగస్తుడుఅయ్యి అణ్వాయుధలు కల్గిన దేశాల స్థానంలో నిల్పినరు. ది హిస్టరీ ఛానెల్ మరియు జియో ఛానెల్ వారు నిర్వహిం చిన దానిలో 2 వ స్థానంలో ఉంది.ఆయన ముస్లిం గా ఖురాన్ ఎంత చదివేవారో భగవత్ గీత అంతే చదివే వారు.పరమత సాహనం తోపాటు మానవత్వం మెండు గల వాడు 11 వ రాష్ట్రపతిగా 90 శాతం పైగా మెజారిటీ తో ఎన్నికయ్యారు పూర్తి స్థాయిలో కర్తవ్యానిర్వహన తో పనిచేసి వ్యక్తి భారత దేశం లో ఏ ఒక్క వ్యక్తి వ్యతిరేకించని వ్యక్తిత్వం అతనిది.ముస్లిం పద్ధతి ప్రకా రం వివాహం చేసుకోక పోవ డం తప్పు కానీ జీవితాంతం బ్రహ్మచారిగాఉన్నారు.ఆయన శకాహారి. ఒక లక్ష మంది విద్యార్థులతో సంభాషించాలని లక్ష్యం తో పనిచేసినడు బోధన వృత్తి అంటే ఎంతో ఇష్టం రాష్ట్ర పతి తర్వాత ఎన్నో విశ్వవిద్యా లయల్లలో వివిధ అంశాలపై మాట్లాడినాడు.40 విశ్వవిద్యా లయల నుండి 7 గౌరవ డాక్టరే ట్స్,పద్మభూషణ్,పద్మవిభూషణ్ తో పాటు భారత రత్న కూ డా అందుకున్నారు. ఇవన్నీ ఒకే ఎత్తు కేవలం ఒక డ్రెస్ ,లాప్ టాప్ ,గ్రంథాలు తప్ప ఏమీ ఉంచుకోలేదు.ఎన్నో అద్భు తమైన పుస్తకాలు రాసినారు రు.2015 జులై 27 నాడు షిల్లాంగ్ లో ఐ.ఐ.ఎం లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కుప్పకూలినడు. కలలు కనండి,వాటిని చేరడా నికిప్రయత్నించండి.ఆయన లాంటి ఒక వ్యక్తిత్వం ఉన్న భారతదేశం చేసుకున్న పుణ్య ఫలం.ఆయన ఆశయాలు సాధనకు నిబద్ధతతో కూడిన యువత తో సాధ్యం. అప్పుడే అతనికి నిజమైన జయంతి మరియు నివాళి.ఆయన భారతదేశాన్ని ఏస్థాయిలో ఉహించారో ఆ స్థాయి లో నిలిపే బాధ్యత నిస్సందేహంగా యువతదే.

# ప్రొఫెషన్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం





ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....



**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో గల ప్రొఫెషన్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి సంతోష్ కుమార్, ఏడిఏ పద్మ, అసోసియేషన్ డీన్ ఏ జి కాలేజీ సిరిసిల్ల సునీత దేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు. ్ల వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు మరియు బీజేఅర్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల గడ్డ సిరిసిల్ల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఈ సదస్సు నిర్వహించారు.

ఆహారం అందరికీ అవసరం. వ్యవసాయ యూనివర్సిటీ వారి యొక్క రీసర్చ్ ను ప్రజలకు ఉపయోగించడానికి కృషి చేస్తున్న విద్యార్థులు నా యొక్క అభినందనలు. విశాలమైన దృక్పథం తో అనేక ప్రయోజనం కోసం రైతులు పంటలు పండిస్తున్నారు. మన దేశం లో 150 కోట్ల జనాభా ఉన్నాకూడా ఆహారాన్ని అందువ్వగలుగుతున్నాం. కరోనా సమయం లో కూడా ఆహారం గురించి ఎక్కడ ఇబ్బంది కలగ కుండా సగర్వంగా నిలబడగలిగింది అంటే ఆది ఒక్క రైతు వలనే. నేను 20 సంవత్సరాలు వచ్చే వరకు వ్యవసాయం చేశాను అన్ని పంటలు పండించే ప్రక్రియ గూర్చి పూర్తి అవగాహన ఉంది. గతంలో సంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయ ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త వంగడాలను, కొత్త పద్ధతులను వరి, పత్తి ఇతరత్ర పంటలను ఆయా పద్ధతులను అలవర్చుకుని రసాయనాలు వాడకుండా విద్యార్థులు తెలియజేసే రకరకాలైన పద్ధతులు రైతులు అలవర్చుకోవాలి. యూరియా బాగా వాడడం వలన అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అనారోగ్యానికి కారణం రసాయన ఎరువులు వాడడం మూలంగానే నేల, నీరు, గాలి, కలుషితం అవుతుంది. ఈ కలుషితం అయిన నేల నుండి ఆహారాన్ని, నీటిని తాగుతున్నాం, గాలి నీ పిలుస్తున్నాం. గతం లో లేని రోగాలు ఆరోగ్య సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. దయచేసి మేలి రకమైన పద్ధతుల ద్వారా ఆర్గానిక్ లో వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని అందరం ఆరోగ్యంగా ఆహారాన్ని మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఇది ఒక్క రోజు తో అయ్యేది కాదు మెల్లమెల్లగా మంచి ఆహారాన్ని అందించి అందరికీ జీవనాల్ని అందివ్వడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు. పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# ప్రపంచ మానవాళి పుస్తకాన్ని రమేష్ రావణుకు బహూకరించడం అభినందనీయం...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భీమ్ ఆర్మీ నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్, కామారెడ్డిజిల్లా చీఫ్ టి. ఎన్ రమేష్ రావణ్ని, నిజామాబాద్ జిల్లా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, (ఎంపీజే) జమాతే ఇస్లామి నాయకులు హుస్సేన్ నేతృత్వంలో జిల్లా నాయకులు, ప్రపంచ మానవాళి జీవన విధాన సరళి నియమావళి అనే పుస్తకాన్ని రమేష్ రావణ్ కి బహుకరించి మంగళవారం సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ నాయకుడు రమేష్ రావణ్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై అనునిత్యం పోరాడుతూ, కల్తీ వ్యాపారాలను, కరప్టర్ అధికారులను దారిలో పెట్టేందుకే భీమ్ ఆర్మీలో పనిచేస్తున్నానని, సమస్త మానవాళిని ఏక కోణంలో చూడడం కొరకు బడుగు బలహీన వర్గాలను చైతన్య పరిచేందుకు అందించిన పుస్తకం తన జీవనశైలికి ఒక స్నేహంగా తోడ్పడుతుందని, ఆయన మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ నిజామాబాద్ ప్రముఖ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆఫీసుల్లో టాయిలెట్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

కొత్తపల్లి రేణుక పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి




**సూర్యాపేట, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ ఆఫీసులు ముఖ్యంగా మండల రెవెన్యూ ఆఫీసుల్లో మహిళలకు టాయిలెట్స్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (%ూూఔ% )ఆధ్వర్యంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుగోపాలరావు గారికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో చాలా చోట్ల ముఖ్యంగా మండల రెవెన్యూ ఆఫీసుల్లో టాయిలెట్స్, వాష్ రూమ్స్ లేవని దీనివల్ల ఆఫీసులకు వచ్చి మహిళలు గంటల తరబడి అక్కడే ఉండటంవల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రభుత్వ ఆఫీసుల్లోనే మహిళలకు కావలసిన అత్యవసరమైన టాయిలెట్స్ వాష్రూమ్స్ లేకపోవడం విచారకరమని అన్నారు మహిళల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన ఎమ్మార్వో ఆఫీసులతోపాటు ప్రభుత్వ ఆఫీసుల్లో టాయిలెట్స్ ను వాష్ రూమ్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మరోసారి చంద్రకళ ఉపాధ్యక్షులు సూరం రేణుక జిల్లా నాయకులు ఐతరాజు పద్మ పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 15-10-2025

# తోపుడుబండ్ల డబ్బా కోట్ల వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి.మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం..!!




**చండూర్ అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** సిఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ చందూరు మండల కేంద్రంలోని తోపుడు బండ్ల డబ్బా కోట్లను తొలగించాలని ఇచ్చిన నోటీసు ఉపసమరించుకోవాలని అదేవిధంగా వర్కర్లపై సమస్యలు పరిష్కరించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ కోరారు మంగళవారం కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ఏ మల్లేశంకు అందజేశారు చండూర్ మున్సిపల్ కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా తోపుడుబండ్లు డబ్బా కోట్లు పెట్టుకొని సుమారు 100 మంది కార్మిక కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణం పేరుతో మున్సిపల్ అధికారులు కార్మికులకు నోటీసులు ఇచ్చి వెళ్లిపోవాలని అనడం అన్యాయమని అన్నారు.కుటుంబాలకు ఫుట్పాత్ వ్యాపారమే జీవనాధారం అని అలాంటి వారి పొట్ట మీద కొట్టకుండా ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాలని కోరారు.రోడ్డు నిర్మాణానికి ఆటంకం లేకుండా తమ వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని అన్నారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో లాగే మా వ్యాపారాలు కూడా కొనసాగించాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ని కోరారు.కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, చిరు వ్యాపారులకు ఇచ్చే రుణాలు ఇప్పిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం తీసుకున్న కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా మీ వ్యాపారాలు మీరు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ్, సీనియర్ నాయకులు మోగదాల వెంకటేశం,తోపుడు బండ్లు మరియు డబ్బా కోట్ల వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరిగి యాదయ్య,గంట యాదగిరి, దేవయ్య, వాజిద్, నరసింహ, జక్కలి నాగరాజు, వాణి, మండలి వెంకటేశం, జహంగీర్, అంజమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల బాలుడు బస్సు కింద పడి మృతి విషాదంలో తల్లిదండ్రులు

**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ రహత్ నగర్ గ్రామంలో మంగళవారం నాడు కృష్ణవాణి హై స్కూల్, భీంగల్ ఒక్క బస్సు పిల్లలకు తీసుకురావడానికి రహత్ నగర్ గ్రామానికి వెళ్ళినప్పుడు ఈ స్కూల్ పిల్లలు ఎక్కిన తర్వాత బస్సు కదిలిన సమయంలో అక్కడ ఉన్న బాలుడు డ్రైవర్ నిర్లక్ష్యం వలన మూడు సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన రహత్ నగర్ గ్రామంలో జరిగింది శ్రీకాంత్ అనే మూడు సంవత్సరాల బాలుడు భూక్య శివలాల్ మనుమడగా సంఘటన జరిగినప్పుడు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు చిన్న గాయమని హటావోటిన కోమలోకి వెళ్లిన శ్రీకాంత్ ని మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ బయలుదేరడం మధ్యలోనే బాలుడు మృతి చెందినట్లు సమాచారం విషయం తెలుసుకున్న భీంగల్ పోలీస్ శాఖ కృష్ణ వాణి హై స్కూల్ కి వెళ్లి బస్సు నడుపుతున్న డ్రైవర్ని అదుపులో తీసుకోవడం జరిగింది ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ పంచరమ్మ బాలుడు




మృతదేహం పోస్ట్ మార్టం కి పంపడం జరిగిందని భీంగల్ ఎస్సై కే సందీప్ తెలిపారు పోస్ట్మాస్టర్ జరిగినాక బాలుడు ముత్య దేవం తో భీంగల్ పోలీస్ టౌన్ గేట్ కడాబహిరించారు మాకు న్యాయం జరిగేదాకా మేము ఎక్కడి నుంచి వెళ్ళమని బాలుడు తండ్రి బాధతో ఆవేదన వ్యక్తం చేస్తూ కండ ముంగట నా కొడుకు చనిపోయాడని ఆవేదన బాధ వ్యక్తం చేశారు ఎస్ఐ సందీప్ కేస్ చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ సందీప్ వెల్లడించారు అత్యంత విషాదకరం, చాలా భాధ కర విషయం రహత్ నగర్ పాత తాండా కు చెందిన భూక్యా స్వామిలాల్ గారి మనవడు కుతూరు కుమారుడు క్రిష్ణ వేణి స్కూల్ భీంగల్ బస్ ప్రమాదం %ూఎఱఎఱవత్% వలన చనిపోయారు... చాలా గోరం...అందరం కలిసి ఆ కుటుంబానికి ధైర్యం ఇద్దాం విషాదంలో ఉన్న కుటుంబానికి ఉదార్చతందుకు ఎస్టి నాయకులు భీంగల్ పోలీస్ టౌన్ కి వచ్చి మీకు న్యాయం జరిగేలాగా చేస్తామని బాలుడు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బిఆర్ గవాయిపై దాడి చేయడం దేశంలో ఉన్న దళిత అందరిపై దాడి చేయడమే

ఢిల్లీ పోలీసు యంత్రాంగం వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్, కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన ధర్నా

ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగలి అధ్యక్షత జరిగింది

జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, బిఆర్ గవాయిపై దాడి నివసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారు బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా %ఎ. ా% రాజు మాదిగ %వీ=ూా% సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅన్ని. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి గారు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. అన్ని కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. అన్ని అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలిఅన్ని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అన్ని ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫాటోళ్ల వెంకటేష్ %మీ=ూా% జిల్లా సీనియర్ నాయకులు,నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ %వీ=ూా% జిల్లా అధికార ప్రతినిధి, రవి మాదిగ %వీ=ూా% జిల్లా ఉపాధ్యక్షుడు,వెలిమల ప్రమోద్ మాదిగ %వీ=ూా% జిల్లా ప్రధాన కార్యదర్శి, కృపారం నటరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి దండు జయరాజ్ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు, బూడిద నవాజ్ మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు ,బండ రాజు మాదిగ %వీ=ూా% జిల్లా కార్యదర్శి, మాస్కురి సాయిలు మాదిగ





%వీ=ూా% జిల్లా సహాయ కార్యదర్శి పద్మారావు మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు, కోలుకుంద మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి,కొంగేరి కృష్ణ మాదిగ %మీ=ూా% నాయకులు, జంగం విజయ్ ప్రసాద్ మాదిగ %వీ=ూా% మునిపల్లి మండల కన్వీనర్, ఏర్పుల పెంటయ్య మాదిగ, కందుకూరు యేసయ్య మాదిగ, బందెల రవికుమార్ మాదిగ, పోతురాజు శివకుమార్ మాదిగ ,రాజేందర్ మాదిగ, రాములు మాదిగ ,దుర్గాదాస్ మాదిగ %వీ=ూా% నాయకులు పాల్గొన్నారు. సామాజిక ఉద్యమా నమస్కారలతో.....

# నరసాపురం మెటల్ క్వారీ బాధితులపై దాడి ు ఆదివాసీ హక్కులపై దాడి!



"బాధితులకు న్యాయం జరగాలి, మైనింగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి" ు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ రంపచోడవరం

**నరసాపురం, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నరసాపురం ప్రాంతంలో అక్రమంగా కొనసాగుతున్న మెటల్ క్వారీపై నిరసన తెలిపిన బాధితులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల వెనుక మైనింగ్ మాఫియా చేతులు ఉన్నాయని, ప్రభుత్వ అధికారులు దీనిపై తక్షణం స్పందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నాడు రంపచోడవరం మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న బ్లాక్ మెటల్ క్వారీపై అసిస్టెంట్ డైరెక్టర్ (మైన్స్ అండ్ జియాలజీ) మరియు రంపచోడవరం తాసిల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లారు. ఆ సందర్భంగా బాధిత రైతులు తమ ఇళ్లకు, పొలాలకు, జీవనాధారాలకు క్వారీ కార్యకలాపాల వల్ల కలుగుతున్న నష్టాన్ని అధికారులకు వివరించారు. ఈ ఎంక్వయిరీ జరుగుతుందన్న సమాచారం ముందుగానే తెలిసిన మైనింగ్ మాఫియా, గ్రామంలోని కొంతమందిని మద్యం, డబ్బుతో ప్రలోభపెట్టి బాధితులపై దాడి చేయించింది. బాధితుల మొబైల్ ఫోన్లు లాక్కొని పగలగొట్టడం, శారీరక దాడులు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని కుంజ శ్రీను తెలిపారు. "ఇది కేవలం బాధితులపై దాడి కాదు ు ఆదివాసీ హక్కులపై దాడి!" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "కొంతమంది ఆదివాసీలు మైనింగ్ మాఫియా ఇచ్చే మద్యం, ముడుపుల బానిసలై తమ సొంత హక్కులను తామే తుంచుకుంటున్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ దౌర్జన్యం గ్రామాన్ని నాశన దిశగా నడిపిస్తోంది," అని తీవ్రంగా విమర్శించారు. నరసాపురం గ్రామంలోని బోడకొండలో గత ఐదేళ్లుగా చట్ట విరుద్ధంగా మైనింగ్ జరుగుతోందని, బినామీల పేర్లతో అక్రమంగా రాతిని తవ్వి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న మైనింగ్ మాఫియా,



గ్రామ అభివృద్ధికి ఒక్క శాతం నిధులు కూడా ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. బాంబు బ్లాస్టింగ్ వల్ల పలు ఇళ్లు పాడైపోయినా నష్టపరిహారం ఇవ్వకపోవడం, బాధితుల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. "బాధితులు పదిమంది ఉన్నా వారికీ న్యాయం జరగాలి. గ్రామంలో మైనింగ్ మాఫియాకు కొమ్ముకాసినవారు ఎక్కువ ఉన్నంత మాత్రాన అక్కడ తప్పు జరగలేదని చెప్పడం సరికాదు," అని హెచ్చరించారు. త్వరలోనే ఈ అంశంపై గ్రీన్ ట్రిబ్యునల్, ఢిల్లీ లో కేసు వేస్తామని ఆయన తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ (మైన్స్ అండ్ జియాలజీ) మరియు తాసిల్దారు తమ రిపోర్టులో నిజాలు దాచిపెట్టకుండా బాధితుల పక్షాన ఉన్న వాస్తవాలను ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిసా చట్టం మరియు సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. "బాధితుల ప్రాణాలకు ముప్పు ఉందని ప్రభుత్వం గుర్తించి, వెంటనే వారికి రక్షణ కల్పించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ వెనుకడుగు వేయదు," అని కుంజ శ్రీను ఘాటుగా హెచ్చరించారు. ప్రస్తుతం రంపచోడవరం డివిజన్ పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నరసాపురం మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కుంజ శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆదివాసీ సంక్షేమ పరిషత్



# శ్రీశైలంప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ డిజిపి

**శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంఅక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిపి ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, శివాజీ స్ఫూర్తి కేంద్రం ,గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిపి తో పాటు కర్నూలు రేంజి డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ %ఖూూ% ,ఈగల్ టీం ఐజీ ఆకే. రవికృష్ణ %ఖూ %,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ %ఖూ % శ్రీ అదిరాజ్ సింగ్ రాణా %ఖూ ,ాఖూ% ఎం.జావళి %ఖూ %. ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ పాల్గొన్నారు.



# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి మాతృమూర్తి దొంతి కాంతమ్మ

**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల మరణించగా హనుమకొండ పట్టణంలోని దొంతి మాధవ రెడ్డి గారి నివాసానికి వెళ్లి దొంతికాంతమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..



# తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి ు- పి . ప్రావీణ్య , జిల్లా కలెక్టర్

**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, %ు=% కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను **http //www.telangana.gov.in/telanganarising%/** అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియచేసారు.

# బంగారం ధరలు పైపైకి.. జర భద్రం తల్లీ..!!



**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బంగారం, వెండి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. ఈ సమయంలో మహిళలు తమ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాల విషయంలో మరింత జాగ్రత్త వహించాలి. ఒంటరిగా రోడ్డుపై వెళ్లేటప్పుడు, రద్దీ ప్రదేశాలలో, మార్కెట్లలో ఎక్కువ ఆభరణాలు ధరించకపోవడమే మేలు. ఇంట్లోని బంగారాన్ని సైతం సురక్షితమైన లాకర్లలో భద్రపరుచుకోవాలి. విలువైన వస్తువులు దొంగిలించకుండా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు..

# కామారెడ్డి జిల్లాలో మద్యం షాపులకు 193 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని నూతన వైన్స్ షాపులకు 193 దరఖాస్తులు వచ్చినట్లు కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ బి హనుమంతరావు మంగళవారం తెలిపారు. కామారెడ్డి ఎక్సైజ్ సీఐ పరిధిలోని మొత్తం 15 వైన్స్ షాపులకు 54 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దోమకొండ ఎక్సైజ్ సీఐ పరిధిలోని మొత్తం ఎనిమిది షాపులకు 32 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ స్టేషన్ పరిధిలోని ఏడు వైన్ షాపులకు 25 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. బాన్సువాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మొత్తం తొమ్మిది వైన్స్ షాపుల గాను 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. బిచ్కుంద ఎక్సైజ్ సీఐ పరిధిలోని 10 వైన్ షాపులకు గాను 38 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 49 వైన్ షాపుల గాను 1999 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.



# శ్రీశైలంలో ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోనికి ప్రవేశించు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

నల్లమల్ల అడవులలో తనిఖీలు ముమ్మరం చేసిన స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ సిబ్బంది.



**శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ 16,వ తేదీన నంద్యాల జిల్లాలోని శ్రీశైలంనకు ప్రధాని పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ %ఖూూ% ఆదేశాలమేరకులి శ్రీశైల క్షేత్రంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇది 24/7 కొనసాగుతుంది. స్పెషల్ పార్టీ సాయుధ బలగాలు శ్రీశైల క్షేత్రం చుట్టుపక్కల గల నల్లమల అడవులలో కూంబింగ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రధాని పర్యటించి ప్రాంతాలలో రోడ్డు మార్గంలయందు రోడ్డు ఓపెనింగ్ పార్టీ సిబ్బంది హ్యాండ్ హెూల్డ్ మెటల్ డిటెక్టర్, హెచ్ హెచ్ ఎం డి) సహాయంతో మరియు పోలీస్ జాగిలాలతో సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరుగుతుంది. గుడి పరిసరాలలో ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా %ఖూూ% ఆధ్వర్యంలో క్యూలైన్లు, భక్తులు వేచి ఉండు కంపార్ట్మెంట్లు, పుష్కరిణి, మాడావీధులు,గుడి పరిసరాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు వాచ్ టవర్లలో(రూఫ్ టాఫ్ )సిబ్బందిని నియమించి బైనాక్యులర్ ద్వారా నిఘా కట్టుదిట్టం చేయడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు అన్ని డార్మెంటరీలు,సత్రాలలో బస చేయుచున్న వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు కొత్త వ్యక్తులపై అనుమానాస్పద వ్యక్తులపై అనునిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ఈతనిఖీలు నిరంతరం కొనసాగడం జరుగుతుంది.

# బాల్య వివాహాలు నిరోధించాలి

**జి.మాడుగుల, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** చిన్న పిల్లలకు వివాహాలు చేయకుండా అందరూ కృషి చెయ్యాలని పీడీ ఝాన్సీ బై అన్నారు . పెళ్లి వయస్సు వచ్చేవరకు ఆడపిల్లలకు వివాహాలు చేయకూడదని ఆమె సూచించారు. మంగళవారం జి.మాడుగుల లో అంగన్వాడీ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. బాలింతలు, గర్భిణీలు కాయగూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పళ్ళు తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుందని సిడిపిఓ బాలమణి దేవి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ 2 ఈశ్వర్ రావు టిడిపి నాయకులు సోమెలి చిట్టిబాబు, పలువురు పాల్గొన్నారు.



# బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే స్థలం ను పరిశీలించిన అధికారులు.

వ్యాపారస్తులకు తగిన జాగ్రత్తలను సూచించిన డీఎస్పీ శ్రీహరి రాజు



**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసే స్థలం ను కాకినాడ జిల్లా, జగ్గంపేటలో పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీహరి రాజు మాట్లాడుతూ బాణాసంచా అమ్మకాలు జరిపే ప్రదేశంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అమ్మకం జరిపే దుకాణదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత మనం చేసేది ఏమీ లేదని, ప్రమాదం జరగకుండానే ముందు జాగ్రత్తగా మనం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని అన్నారు. దుకాణానికి, దుకాణానికి మధ్య పది అడుగుల దూరం ఉండేలా షెడ్లు రూపొందించుకోవాలని ప్రతి దుకాణం దగ్గర నీళ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, ఇసుక తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, బాణాసంచా దుకాణదారుల యజమానులు పాల్గొన్నారు.

# “బురదజల్లే రాజకీయాలు కాదు నిజం మాట్లాడండి!”

రంపచోడవరం దేవీపట్నం మండలంలో కూటమి నాయకుల ఘాటైన ప్రతిస్పందన ౧ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు






**రంపచోడవరం, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో టిడిపి%–%జనసేన%–%బీజేపీ కూటమి నాయకులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. “ప్రజలను తప్పుదారి పట్టిస్తూ కూటమి ప్రభుత్వంపై కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు” అని కూటమి నాయకులు ఆరోపించారు. ఈ సమావేశం టిడిపి మండల అధ్యక్షుడు గొల్ల చంటి బాబు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు జరిగింది. సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ, “వైసీపీ ప్రభుత్వం ఎంచుకున్న మార్గం పూర్తిగా హాస్యాస్పదం. నిజాలు బయటపడిన తర్వాత ప్రజల దృష్టిని మళ్లించేందుకు అబద్ధపు ఆరోపణలతో డ్రామాలు ఆడుతున్నారు” అని మండిపడ్డారు.

### కల్తీ మద్యం కేసు వెనుక అసలు కథ

2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యాపారం విస్తృతంగా జరిగినా, ఆ వ్యవహారానికి బాధ్యులు ఎవరో ప్రజలందరికీ తెలుసు అని కూటమి నాయకులు అన్నారు. “అప్పుడు ఎవరు అధికారంలో ఉన్నారు? ఎవరి అనుమతులతో ఆ మద్యం అమ్మబడింది?” అని ప్రశ్నించారు. “ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు నల్లధనంగా మారాయి. పౌరుల రక్తాన్ని పీల్చి సంపాదించిన డబ్బుతోనే ఇప్పుడు రాజకీయ మాయాజాలం ఆడుతున్నారు,” అని విమర్శించారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్న డిజిటల్ పేమెంట్స్ సదుపాయాన్ని మద్యం దుకాణాల్లో ఎందుకు నిషేధించారో వైసీపీ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. “ఒక చిన్న కిరాణా షాప్‌లో కూడా ‘ఫోన్‌పే’, ‘గూగుల్ పే’ వంటి ఆప్షన్లు అందుబాటులో ఉండగా, కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న మద్యం దుకాణాల్లో మాత్రం డిజిటల్ లావాదేవీలను ఎందుకు నిలిపివేశారు?” అని ప్రశ్నించారు.

ప్రజా మనస్సుల్లో మార్పు స్పష్టమవుతోంది: జనసేన నాయకుడు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ, “ప్రజలు అన్ని చూస్తున్నారు. ఇప్పుడు వారిని మోసం చేయడం అసాధ్యం. ఒకప్పుడు 11 సీట్లు కోల్పోయిన వైసీపీ, ఇలాగే అబద్ధపు ప్రచారం కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ఒక్క సీటు కూడా దక్కదు” అని గట్టిగా హెచ్చరించారు. “రాజకీయాల్లో మర్యాద, నిజాయితీ తప్ప ఇంకేదీ నిలబడదు. మాట్లాడే ముందు పది సార్లు ఆలోచించండి” అని వైసీపీ నాయకులకు సూచించారు.


### ఈ ప్రెస్ మీట్‌లో పాల్గొన్న నాయకులు

టిడిపి మండల అధ్యక్షుడు గొల్ల చంటి బాబు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నల రాంబాబు, సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, సీనియర్ నాయకులు పి.ఎన్. మూర్తి, తాటి రాజేష్, కోండ్ల సురేష్ రెడ్డి, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. కూటమి నాయకులు స్పష్టం చేశారు ౧ “బురదజల్లే రాజకీయాలు కాదు, ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. అసత్య ప్రచారాలతో ప్రజల మద్దతు దక్కదు. ప్రజల నమ్మకం మాకు అస్త్రం.”


## నేవి(వైజాగ్)మారతాన్ లో మెరిసిన గిరిజన బాలిక

–5కి.మీ పరుగు పందెంలో బంగారు పతకం సొంతం.

–శారద నికేతన్ పాఠశాల విద్యార్థి కొర్ర జీవన తన్య!!







**అరకువాలీ, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువాలీ మండలం లిట్టి గూడ గ్రామం సాధారణ మధ్య తరగతి కుటుంబం తండ్రి కొర్ర బాబురావు వ్యవసాయ కూలీ చేసుకుంటూ శారద నికేతన్ పాఠశాల 3వ తరగతి,సి సెక్షన్ లో చదివిస్తున్నారు. విశాఖపట్నం లో నిర్వహించిన నేవి మారతాన్ 5కిలోమీటర్లు పరుగులు పందెంలో బంగారు పతకం సాదించి మొదటి స్ధానం నిలిచింది అరకు చలి ఉత్సవ 5.కె రన్ మొదటి స్ధానం, తలసీమ రన్ 5కె.రన్ లో 1మొదటి స్ధానం, యూత్ పేస్ట్ మార్తన్ 5కె.రన్ లో 2 వ స్థానం సాదించిన కొర్ర జీవన తన్య 8 సంవత్సరం వయస్సు సంపాదించుకుంది. విశాఖపట్నంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కిలోమీటర్లు రన్ వే కూడ మొదటి స్ధానం సంపాదించిన జీవన తన్య కు శారద నికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవులు మాట్లాడుతూ... ఇంత చిన్నవయస్సులో బంగారు పతకం సాధించి పాఠశాలకు పేరు తెచ్చిన జీవన తన్యకు గర్వంగా ఉంది అని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు స్కూల్ సిబ్బంది అందరు జీవన తన్య శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఇలాంటి పతకాలు మరి ఎన్నో సాధించాలనికోరారు. ఈ కార్యక్రమం తండ్రి కొర్ర సుబ్బారావు, స్కూల్ సిబ్బంది పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ






**శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది.తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు.అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## బాణాసంచా దుకాణాలను ఆర్డీవో రామలక్ష్మి తనిఖీ



**చెరుకుపల్లి అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో మంగళవారం ఆర్డీవో రామలక్ష్మి పాత ఫైర్ కాకర్స్ అమ్మే దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి దుకాణాల్లో భద్రత ప్రమాణాలు సరి అయినవిగా పాటించబడుతున్నాయా అని జాగ్రత్తగా పరిశీలించారు వ్యాపారుల వద్ద ఫైర్ కాకర్స్ నిల్వ విక్రయ విధానాలు అన్ని నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అని కూడా పరిశీలించారు ఫైర్ కాకర్స్ వ్యాపారులు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు ఆమె వెంట తాసిల్దార్ సి హెచ్ పద్మావతి చెరుకుపల్లి ఎస్సై అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## యనమలను కలిసిన శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ పేరేటి ఈశ్వర్,



**శంకవరం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శాలివాహనుల సమస్యల పరిష్కారానికి యనమలను కలిసిన శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ పేరేటి ఈశ్వర్, కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో మాజీ మంత్రి యనమల రామకృష్ణ ని తేటగుంట పార్టీ ఆఫీసులో కలసి వృత్తిపై ఆధారపడిన శాలివాహన కులస్తుల సమస్యలను పరిష్కరిస్తారించాలని కుండలు చేసే వారికి ఉచితంగా మట్టిని ఇవ్వాలని, ఆర్థికపరమైన సమస్యలపై కృషి చేయాలని కోరారు, యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ శాలివాహన వృత్తిని కొనసాగించే వారికి ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం తోడుగా ఉంటుందని శాలివాహన సమస్యలను సానుకూలంగా తమ వంతు కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణ, టిడిపి నాయకులు అమలాపురం సత్యనారాయణ, భీమా బత్తుల చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామి పనులలో అక్రమాలకు చెక్

ముఖ హాజరు ప్రక్రియలో పాల్గొన్న టెక్నికల్ అసిస్టెంట్ నలగాటి



**యర్రగొండపాలెం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా జాబ్ కార్డు దారులందరివి ముఖ హాజరును తీసుకుని కార్డులను ఇకేవైసీ చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయడంతో ప్రస్తుత ఫీల్డ్ అసిస్టెంట్లు కార్డుదారుల ముఖ హాజరును చేపట్టే ప్రక్రియలో ఉన్నారు. మంగళవారం త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామపంచాయతీ దివేపల్లిలో గ్రామంలో జాబ్ కార్డ్ కలిగిన వారికి ముఖ హాజరు ఎలా తీయాలి అనే విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ కి టెక్నికల్ అసిస్టెంట్ నలగాటి శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కి టెక్నికల్ అసిస్టెంట్ నలగాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధి పనులలో భాగంగా కాలువల పూడికలు తీయటం, పశువుల షెడ్లు, హార్టికల్చర్, హౌసింగ్,పలుశాఖలలో కూలీలకు వంద రోజులు పని కల్పిస్తున్నట్లు తెలిపారు.అయితే సామాజిక తనిఖీల్లో బోగస్ మస్టర్లకు చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈకేవైసీ ప్రక్రియను చేపట్టింది, అలాగే ముఖ హాజరును అమలు చేయాలని నిర్ణయించింది. దీనితో నకిలీ జాబ్ కార్డులు వెలుగు చూసే అవకాశం ఉండదని చెప్పారు. ఆయన వెంట బి ఎఫ్ టి మురికిపూడి యేసుదానం ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ ఉన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు






**(నంద్యాల) శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించబడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరిసహకారం అందించాలని కోరారు.

## చొప్పెల్లలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద ఘనంగా అన్నసమారాధన.





**ఆలమూరు, అక్టోబర్ 14(అఖండ భూమి న్యూస్):** దేవీశరన్నవరాత్రుల ముగింపు అనంతరం ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడివద్ద మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు.సుమారు పది వేల మంది భక్తులు అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు.

## బాణసంచా విక్రయాలకు పోలీసుశాఖ అనుమతి తప్పనిసరి

యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య



**యర్రగొండపాలెం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** దీపావళి పండుగ నేపథ్యంలో మండలంలో బాణసంచా దుకాణాల నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సోమవారం యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.బాణసంచా తయారీదారులు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే దుకాణాలు ఏర్పాటుచేసుకుని విక్రయించాలని తెలిపారు.ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధ – కాలు, రెండు బక్కెట్లు పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

## వెలగల పాలెం లో జీఎస్టీ పై అవగాహన

ఎంపీడీవో బాలమురళీకృష్ణ



**కొయ్యూరు అల్లూరు జిల్లా అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజానీకం అందరం జీఎస్టీ పై అవగాహన కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి బాలమురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలో వెలగల పాలెం పంచాయితీలో జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో బాలమురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల జీఎస్టీ పై బాధిస్థాయిలో తగ్గింపు చేయడం జరిగిందని వీటిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో బోర్లు సమస్య అధికంగా ఉందని అలాగే కితాబు గ్రామంలో ఉన్న పాఠశాల సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పై ఉప ముఖ్యమంత్రి తో సమీక్షా సమావేశం

శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం







**(మంగళగిరి) శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరి,ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, దశల వారీగా అభివృద్ధి ప్రణాళికలపై సమగ్ర సమీక్ష శ్రీశైలం ఆలయం పరిసర ప్రాంతాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు, క్షేత్ర అభివృద్ధి కొరకు అటవీ శాఖ అభ్యంతరాలు తదితర అంశాలు, విస్తరణపై చర్చ సమీక్షా సమావేశంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, అటవీ శాఖ ఉన్నతాధికారులు. శ్రీశైలం అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌లో రహదారులు, వసతి గృహాలు, పార్కింగ్, భక్తుల సౌకర్యాలు, పర్యాటక మౌలిక సదుపాయాలపై దృష్టి ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ, అటవీ శాఖ అనుమతులపై సమగ్ర సమీక్ష ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో భవిష్యత్తు లో శ్రీశైల క్షేత్ర మాస్టర్ ప్లాన్ పై ఫోకస్... మాస్టర్ ప్లాన్ కు సంబందించిన సమగ్ర సమాచార నివేదిక ను రేపు శ్రీశైలం రానున్న ప్రధాని మోడీ కి సమర్పించే ఆలోచన లో అధికారులు.


## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో రత్నమ్మ మరియు వారి బృందం, కర్నూలు మరియు ఆర్.కె. జమన్నస్వామి మరియు వారి బృందం, యమ్మిగనూరు, కర్నూలు జిల్లా వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శుక్లాంబరధరం, శివశంభో, వరాల దేవుడయ్యా, లింగాష్టకం, శ్రీశైల శివమయం, శివశివ శంకరా, అమ్మా భ్రమరాంబాదేవి, కనరండి కనరండి శ్రీశైలం మొదలైన పలు భక్తిగీతాలను, భజనకీర్తనలను కాశీవిశ్వనాథ్, శ్రీనివాసులు, శివ, రత్నమ్మ, గోపాలకృష్ణ, మహేష్ తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని మహేష్, తాళ సహకారాన్ని మద్దిలేటి, యల్లప్ప, పెద్దయ్య, క్రిష్ణమూర్తి కామాక్షి తదితరులు అందిస్తున్నారు కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.


## గుమ్మడి గొండ లో నల్లగొండ అమ్మ పండగ

ఘనంగా నిర్వహించిన శెట్టి నూకరాజు సైన్యం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గుమ్మడి గొండ గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి పండగ స్వర్గీయ మాజీ సర్పంచ్ శెట్టి నూకరాజు సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . అమ్మవారికి వేకువజామునే పూజలు అభిషేకములు నిర్వహించి అమ్మవారి దర్శనార్థం భక్తులకు అన్ని సౌకర్యములు ఏర్పాటు చేసి అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి సంబరం ఊరేగింపుగా బయలుదేరి సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా భజనలు కోలాటములు జనరంజకమైన వేషధారణలో ఊరేగింపుగా పురవీధుల్లో బయలుదేరి మందు గుండు సామాగ్రి విద్యుత్ కాంతులు వెలుగుల్లో సంబరం జరిగింది అనంతరం భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమం లో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొయ్యూరు సీఐ శ్రీనివాసన్ కలిసిన ఎంపీపీ బడుగు రమేష్



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావును ఎంపీపీ బడుగు రమేష్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. అనంతరం సిఐ శ్రీనివాసరావు ఎంపీపీ బడుగు రమేష్ పుష్పగుచ్ఛం అందించి దుస్సాల్వతో ఘనంగా సత్కరించారు .అనంతరం మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అంబటి నూకాలమ్మ సర్పంచులురీముల శ్రీను, పోరా రాజబాబు, కుశ లవ, నాగేంద్ర కొండబాబు తదితరులు పాల్గొన్నారు

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి....

### ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య డిమాండ్..



**దేవనకొండ అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** 2024 ఎన్నికల మేనిఫెస్టోలో రజకులను ఎస్సీ జాబితాలోకి చేరుస్తామని చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చారని,ఆ మాటను నిలబెట్టుకోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శులు ఎం. కారన్న సి.రాజశేఖర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో రజక సంఘం నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి కారన్న, రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రాజశేఖర్ లు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలగా ఉన్నాం, కానీ ఈ రాష్ట్రంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా రజకుల గురించి మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీసీ - ఏ లో రజకులు ఉన్నారు. ఇక్కడ రజకులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలగా రజకులు వెనకబడి ఉన్నారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ నెల 16వ తేదీన మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు వస్తున్నారు కాబట్టి ఎన్నికల ముందు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు గారు, నరేంద్ర మోడీ గారు నిలబెట్టుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నాయకులు బజారి,శ్రీనివాస్, రమేష్ ,వీరేశ్ సిపిఐ మండల కార్యదర్శి నరసరావు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్....



**రాజపేట అక్టోబర్ 14. (అఖండభూమి న్యూస్):** రాజపేట మండల కేంద్రం నుండి ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి నూతనంగా బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నాడు నూతన బస్సు రాజాపేట మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన బస్సు కు ప్రయాణికులతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సును ఏర్పాటుచేసిన ఎమ్మెల్యేకు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## డీజీపి శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్....



**ఆలేరు అక్టోబర్ 14. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) బి. శివధర్ రెడ్డిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సన్మానించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు....

## బడి ఈడు పిల్లలను పని చేయించడం చట్ట విరుద్ధం

### బాల కార్మికులతో పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు....

### పోలీసు శాఖ హెచ్చరిక...






**ఆలేరు అక్టోబర్ 14. (అఖండభూమి న్యూస్):** బడి ఈడు పిల్లలతో చట్ట విరుద్ధంగా పనిచేయడం నేరం అని రాచకొండ ఏ హెచ్ టి యు ఎస్ ఐ ఎండి ఖలీల్ అహ్మద్, మహిళా ఏఎస్ఐ మీనా కుమారి, పోలీస్ కానిస్టేబుల్ భానుప్రసాద్, ఎస్పీఓ అరుణ, ఆలేరు ఎస్సై వినయ్ లు అన్నారు. మంగళవారం నాడు రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్ఓటి, ఎల్బీనగర్ ఇంచార్జి, అదనపు డిసిపి ఎండి షాకీర్ హుస్సేన్ సూచనల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాల బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బాలికలను, మహిళలను మోసపూరితంగా, బలవంతంగా అపహరించి, బలవంతపు వ్యభిచారం చేయించడం చట్టవిరుద్ధమని అన్నారు. బాలలను అమ్మడం, బాలలతో భిక్షాటన చేయించడం, బాలికలను వేధించడం, సైబర్ క్రైమ్స్ చేయించడం, అవయవాల మార్పిడి కోసం ఉపయోగించడాన్ని ఉక్కు పాదంతో అణచివేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మహిళలకు ప్రయాణంలో టీ సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, నూతన చట్టాలు అయినా భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరి సురక్ష, భారతీయ సాక్షా అధినేయం లపై అవగాహన కల్పించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మూసాలకు గురైతే వెంటనే 1930 కు సమాచారం అందించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం 1091, 181, పిల్లల రక్షణ కోసం 1098, 112, 100 వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నెంబర్లను క్రయకలు ఉపయోగించాలని చెప్పారు. వీటన్నిటి స్థానంలో 112 నంబర్ నిరంతరం సాగుతుందని అన్నారు. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా, సమర్థవంతంగా స్పందించడం జరుగుతుందని తెలిపారు. మీ సదస్సులో పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, పోలీసు సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ నాయకులు....




**యాదగిరిగుట్ట అక్టోబర్ 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్టకు చెందిన టి ఆర్ 9 విలేఖరి నరసింహ చారి బావ, రాళ్ల బండి నరసింహాచారి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న మోపి దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్ మంగళవారం నాడు యాదగిరిగుట్టలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నరసింహ చారి కుటుంబాన్ని, ఆయన బావ రాళ్ల బండి నరసింహాచారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద కాలంలోనే ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుని కుటుంబానికి నిరంతరం అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. గౌతమి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతార్ సింగ్ ఆర్య ను కలసిన వైసిపి నాయకులు





**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎస్టి కమిషన్ చైర్పర్సన్ అంతార్ సింగ్ ఆర్య ను మర్యాదపూర్వకంగా అరకు పార్లమెంటు మాజీ సభ్యురాలు గొడ్డేటి మాధవి తోపాటు ప్రజాప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ దృష్టికి పార్వతిపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో గురుకుల బాలికల పాఠశాలలో గిరిజన విద్యార్థులకు జరిగిన కలుషిత నీటి సంఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇద్దరు విద్యార్థులు మరణించారని తెలియజేశారు. అనంతరం మరణించిన ఇద్దరు గిరిజన విద్యార్థుల కుటుంబాలకు వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు చొప్పున అందించిన విషయాన్ని కూడా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సంఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ చైర్పర్సన్ ఉదాహరణతో స్పందిస్తూ త్వరలోనే కమిషన్ సభ్యులు పర్యటిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం అరకు నియోజవర్గం అనంతగిరి మండలం షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఐదు గిరిజన పంచాయతీలో గల గిరిజన ప్రాంతాలను షెడ్యూల్ ఏరియాలో కడపకు పోవడం వల్ల గిరిజన చట్టాలు వారికి వర్తించడం లేదని దీని వలన అక్కడి గిరిజనులు అంతా అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో గిరిజన భూములను అనేకమంది గిరిజన యాత్రలో బలవంతంగా కొనుగోలు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలియజేశారు. అమాయకులైన గిరిజన ప్రజలనుండి బలవంతంగా గిరిజనేతరులు భూములు కొనుగోలు చేయడంతో వారంతా నిరుపేదలకు మారి ఉపాధి కోల్పోవలసిన దుస్థితి నెలకొంటుందని కావున ఐదు నాన్ షెడ్యూల్ పంచాయతీలను ఫిఫ్త్ షెడ్యూల్లో చేర్చాలన్నారు. భీం పోలు రొంపల్లి బొమ్మ కోట ఎన్ ఆర్ పురం గురుగుబిల్లి ప్రాంతాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చి ఆ ప్రాంత గిరిజనులకు న్యాయం జరిగేటట్లు చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అరకు ఎంపీ తనుజరాని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి అరకు ఎమ్మెల్యే రాగం మధ్య లింగం ఉమ్మడి విశాఖ జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాజీ డిప్యూటీ సీఎం లో రాజన్న దొర పుష్ప శ్రీవాణి పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జిసిసి మాజీ చైర్పర్సన్ స్వాతిరాణి పార్వతిపురం మన్యం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు శత్రు చర్ల పరిషత్ రాజు బృందం కలిశారు

## ఆధ్యాత్మిక ప్రచారకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి కంకణాల రాజేశ్వర్ ను సత్కరించిన

**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలానికి చెందిన కంక్కుణాల రాజేశ్వర్ సన్మానించడం జరిగింది భారతీయ ధర్మానికి పట్టుగొమ్మ ఆధ్యాత్మిక భావన: కంకణాల రాజేశ్వర్ భీంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత, చరిత్ర పరిశోధకుడు, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆధ్యాత్మిక ప్రచారకుడు కంకణాల రాజేశ్వర్ ను ఎడపల్లి శ్రీ గురుదత్త ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు నాగసాధు కైవల్య దత్తానందగిరి స్వామి సోమవారం సప్తమి రోజున శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నాగసాధు కంకణాల రాజేశ్వర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధ్యాత్మిక బోధనలు, ఆధ్యాత్మిక విలువలు, ఆధ్యాత్మిక, ధార్మిక సూత్రాలను విరివిగా ప్రచారం చేస్తూ, విధేయుడుగా ఉంటూ, ఆశ్రమాలు, ఆలయాలు వృద్ధి చెందాలని గురువుల వద్ద గురువులు ఇచ్చే సన్మార్గము, నైతిక, ఆధ్యాత్మిక, ధార్మిక శిక్షణలు ఇచ్చే సత్కార్యాల్ని మరియు ఆలయ, ఆశ్రమాల వార్షికోత్సవాల్ని మహారాజుల పుణ్యతిథుల్ని, ఆరాధన మార్గాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రజలందరూ యజ్ఞ యాగాదుల్లో పాల్గొనేటట్లు పలువురితో సంప్రదించి సంభాషిస్తూ స్వయంగా తాను కూడా పాల్గొంటూ మనసా వాచా కర్మణా(త్రికరణ శుద్ధి) తో వ్యవహరిస్తున్న ఆశ్రమాల అభివృద్ధే శ్రేయస్సుగా ధ్యేయంగా కార్యాచరణను రూపొందించడంలో ప్రధాన భూమికను పోషిస్తున్న త్యాగశీలి, సుగుణవంతుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కంకణాల రాజేశ్వర్ గారిని ఎడపల్లి శ్రీ గురుదత్త ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు నాగసాధు, కైవల్య దత్తానందగిరి స్వామి సోమవారం రోజు ఆశ్రమ సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ



ఆశీర్వాదం ఆశీస్సులు సదా ఉండాలని ఉంటాయని నాగసాధు కంకణాల రాజేశ్వర్ ను దీవించారు. మహాత్ముల, సద్గురువుల, సాధుసంతుల గురువుల ప్రవచనాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు సత్సంగాలు రచనల ద్వారా ప్రజలను భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడానికి కంకణాల రాజేశ్వరి కంకణం కట్టుకొని విశేష కృషి సల్పు. ఆధ్యాత్మిక విలువలతో పాటు సంఘంలో మానవీయ విలువలను పెంచడానికి కంకణాల రాజేశ్వర్ సాయి శక్తుల ప్రయత్నిస్తున్నారు ప్రజలు సరైన ధర్మ మార్గంలో జీవించడానికి సద్గుణ ప్రవర్తన స్వీయ క్రమశిక్షణ వంటి సూత్రాలను ప్రేరేపిస్తున్నారు సార్వత్రిక సోదర భావం ప్రేమ తత్వాన్ని పెంపొందిస్తున్నారు ప్రపంచ సంస్కృతి పై పాటుపడాలని నాగసాధు కంకణాల రాజేశ్వరి ఉద్దేశించి పునరుద్ఘాటించారు. ఈ శుభ సందర్భంగా సన్మాన స్వీకర్త కంకణాల రాజేశ్వర్ స్పందించి మాట్లాడుతూ గురువుల ప్రవచనాలు మానవీయ విలువలకు ప్రేరణ ఇచ్చేలా ఉండాలి. మానసిక వికాసం జరిగి మనశ్శాంతి కలగాలి. మన ఋషులు అహాన్ని జయించినవారు. వ్యక్తిగత స్వార్థాన్ని విసర్జించినవారు. ఖ్యాతి కోసం ఆరాటపడిన వారుగా తమ పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండాలని ఆశించిన వారు కానే కాదు. వారు కోరుకున్నది కేవలం మానవాభ్యుదయం, ఉన్నతమైన ఆలోచనలతో విశిష్టమైన వ్యక్తిత్వంతో జీవనం సాగించటం. సమాజాభ్యున్నతి కోసం నిష్కామ కర్మలు చేయాలి అని కంకణాల రాజేశ్వర్ అన్నారు ఈ పూజా కార్యక్రమంలో భక్తులు బంధువులు పాల్గొన్నారు

## కన్నాల గ్రామపంచాయతీ భూములు కబ్జాదారులకు కల్పతరువు



ఎకన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల నెమిల్ల గుట్ట.ఏమైనట్టు?

**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల గ్రామపంచాయతీ లో-సర్వే నంబరు60 నందు 55 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమి, ఇందిరమ్మ గృహాలకు కేటాయించాలి! ఐకన్నాల గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమిని కొంతమంది బడా వ్యాపారస్తులకు, అలాగే ప్రజాప్రతినిధులకు లావని పట్టా చేసి రియల్ ఎస్టేట్ చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు గైకొనాలి! గుట్టలకు పట్టాలిచ్చిన అధికారులను తక్షణమే ఉద్యోగాల నుండి తొలగించాలి! ప్రభుత్వ,అసైన్డ్, భూములు,అనర్హులకు లవని పట్టాలు, లావని పట్టాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు,నాల పర్మిషన్ లు, గత ప్రభుత్వంలో అసైన్డ్ కమిటీలే లేవు, లవని పట్టాలు ఎలా ఇచ్చారు ? ఎర్రకుంట చెరువు పై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి యధావిధిగా ఎర్రకుంట చెరువు పనులను యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభించాలి! మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని కన్నాల గ్రామపంచాయతీ నందు నెమిల్ల గుట్టని కొంతమంది రియల్ ఎస్టేట్,రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు గుట్టను మాయం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఫ్లాట్లు చేసినారు. ఈ సందర్భంగా రైతు కార్మికుల సంఘాల వేదిక నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క ప్రాంతంలో దాదాపు 20,30 సంవత్సరాల క్రితం నెమిళ్ళ గుట్ట ఉండేది. ఇక్కడ నెమళ్ళు,ఉండేవి అందుకే ఆ గుట్ట ప్రాంతాన్ని నెమిల్ల గుట్ట అని నామకరణం ఉండేది. కానీ కరోనాకాలం వినియోగించుకొని కొంతమంది భూ కబ్జామాఫియా వ్యక్తులు గుట్టను నామరూపాలుగా లేకుండా చేసి ఆ మట్టిని అక్కడ ఉన్నటువంటి చెరువు నందు నింపి చెరువు కూడా లేనివిధంగా ఫ్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. దీనికి గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కూడా వత్తాసు పలికిన సంఘటనలు ఉన్నవి,ఈ యొక్క ప్రాంతమంతా బఫర్ జోన్ క్రింద వస్తుంది. అయినా యదేచ్ఛగా తిరుమల హిల్స్ పేరుతో ఫ్లాట్లు చేసి విక్రయించడం జరుగుతున్నది. తిరుమల హిల్స్ తో పాటు ఇంకో రెండు పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే,చొరవ తీసుకుని నేమిల్ల గుట్ట తొలగించుటకు సహకరించిన నాయకులపై ఫ్లాట్లు విక్రయిస్తున్న తిరుమల హిల్స్ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. అలాగే కన్నాల గ్రామపంచాయతీలో గల సర్వే నంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటలు ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలకు ఇంద్రమ్మ గృహాలకు కేటాయించాలి. లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్,అలాగే సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసిఉంటుందని రైతు - కార్మికుల సంఘాల వేదిక డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో టీ.మని రామ్ సింగ్ (తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు) ఎండీ.చాంద్ పాషా (సిపిఐ ఎం -ఎల్)ఎన్డి రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్ (ఎస్ జీ కె ఎస్) సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు. గోగర్ల శంకర్ (ఏ ఐ కే కే ఎస్) రాష్ట్ర నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం





### అన్ని వర్గాలకు సముచితంగా విద్యావకాశాలు

### వర్గీకరణ ఫలితాలు కండ్లముందు కనిపిస్తున్నాయి

### విద్యాశాఖ అధికారులతో సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

### డ్రాప్ అవుట్స్ అవకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి

### ఫాకల్టీ, సీనియర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశం

**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇంతకాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలకు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల సీట్లను భర్తీ చేశారు. ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు. మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, జేఎన్‌టీయూ వీసీ కిషెన్ కుమార్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం అవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు. ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణతో ఇన్నాళ్లూ గుర్తింపునకు నోచుకోని వర్గాల పిల్లలకు కూడా ఉన్నత విద్యావకాశాలు రావడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేర్చుకోవడం, మొదటి ఏడాదిలోనే వర్గీకరణ ఫలాలు ఆయా కులాలకు అందడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు. వర్గీకరణ అనేది అత్యంత వెనుకబడిన కులాల వారికి చేయూతనిచ్చి సామాజిక న్యాయాన్ని సాధించడం కోసమే తప్ప, ఏ కులానికి వ్యతిరేకం కాదు అని తాము మొదట్నుంచీ చెబుతున్నామని, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర సీట్ల కేటాయింపుతో ఇది మొదటి ఏడాదిలోనే నిరూపితం అయిందన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి సూచించారు. అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా విద్యార్థులు ఆత్మన్యూనతకు లోను అవకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతుల నిర్వాహించాలని, సైకాలజిస్టులతో మోటివేషన్ క్లాసులు చెప్పించాలని సూచించారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి టీచింగ్ ఫాకల్టీని, సీనియర్ స్టూడెంట్లను మెంటార్లుగా నియమించాలని సూచించారు. అకాడమిక్స్‌తో పాటు లాంగ్వేజ్, ఇతరత్ర అవసరమైన స్కిల్స్ నేర్పించేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. విద్య, వైద్య రంగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు.

# విద్యార్థి సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కండి










ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లాకార్యదర్శి సురేంద్ర.

సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర

**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ పత్తికొండ పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సురేంద్ర అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని గత ప్రభుత్వం కూడా ఫీజు రియంబర్స్మెంట్ తల్లుల ఖాతాల్లో వేసి విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురి చేశారని కూటం ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయడం వహిస్తుందని ఈ సంవత్సరం అకాడమీ ఇయర్లో ఇంకా ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ ఇలా ఖాతాలో వేయకుండా జాప్యం చేయడంతో కాలేజీల యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులతో ఫీజులు వసూలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని వెంటనే సంబంధిత కాలేజీల్లో ఫీజు రియంబర్స్మెంట్ జమపరిచి విద్యార్థుల పైన విద్యార్థి తల్లిదండ్రుల పైన భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.

**పత్తికొండ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ**

పత్తికొండ ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఏ. జోష్న కుమారి, ఏ. విష్ణువర్ధన్, ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా సోమేశ్ సహాయ కార్యదర్శిగా కే. శివ, పి. విష్ణు, కే. నరేంద్ర, నాగరాజు, లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎం. ధర్మ తేజ, వినయ్ కుమార్ ఆచారి ఉదయ్ భరత్, ఎస్. తరుణ్, అరవింద్, దస్తగిరులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. నాగరాజు, కే. శివ, ఎం. ప్రభాస్, జె. వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధనగిరి గ్రామంలో రోడ్ల దుస్థితి...

- బురద మయమవుతున్న వీధులు..
- ఇబ్బందుల్లో ప్రజలు ..
- పట్టించుకోని అధికారులు ...
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన వ్యక్తం..




**వెల్దుర్తి అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో వర్షాలు మొదలయ్యే ప్రతి సారి రోడ్లు బురద మయమవుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు గుంతలతో నిండిపోవడంతో వర్షపు నీరు నిల్వవుతోంది. సైడ్ కాలువలు లేకపోవడంతో ప్రతి చినుకూ రోడ్డుపైనే ప్రవహించి, వాహనదారులు, పాదాచారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ...**

"ప్రతి వర్షంలో ఇలాగే నీరు నిలిచిపోతుంది. పిల్లలు పాఠశాలకు వెళ్లడం కష్టమవుతోంది. వాహనాలు జారిపడి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం, స్థానిక అధికారులు శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వీరన్న గట్టు చెరువు అభివృద్ధి చేస్తే వెల్దుర్తి సస్యశ్యామలం!













రైతులకు, పట్టణ ప్రజలకు వరమయ్యే చెరువు..

ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వేల మందికి లబ్ధి..

700 ఎకరాల విస్తీర్ణంలో వీరన్న గట్టు చెరువు

4 వేలమంది రైతులు లబ్ధి పొందే అవకాశం

1000 ఎకరాలకు ప్రస్తుత సాగునీరు లభ్యం

కోదండపురం%-%బింగి దొడ్డి రహదారి

పునర్నిర్మాణం అత్యవసరం

**వెల్దుర్తి, అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణానికి అద్దం పట్టే వీరన్న గట్టు చెరువు, అభివృద్ధి దిశగా ఒక అడుగు వేస్తే ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతుంది. సుమారు 700 ఎకరాల విస్తీర్ణంలో విరాజిల్లే ఈ చెరువు, పట్టణ ప్రజలకు తాగునీటి వనరుగా, రైతులకు సాగునీటి ఆధారంగా నిలుస్తోంది. ప్రస్తుతం పాక్షికంగా మాత్రమే ఉపయోగంలో ఉన్న ఈ చెరువు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితే 4 వేలమంది రైతులు నేరుగా లాభపడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

**-సాగు నీటికి ప్రాణాధారం-**

వీరన్న గట్టు చెరువు నీటిని ఆధారంగా చేసుకొని రైతులు సీజనల్ పంటలు సాగు చేస్తున్నారు. చెరువు పరిధిలోని

**కోదండపురం వైపు 2000 ఎకరాలు,**
**బింగి దొడ్డి వైపు మరో 2000 ఎకరాలు**

సాగునీటిపై ఆధారపడి పంటలు పండిస్తున్నారు. ప్రస్తుతం 1000 ఎకరాల్లోనే సాగు జరుగుతున్నా, చెరువు పునరుద్ధరణ జరిగితే నాలుగు రెట్లు విస్తీర్ణంలో పంటలు పండించవచ్చని రైతులు చెబుతున్నారు. రహదారి శిథిలావస్థ ౦ రవాణా సమస్యలు కోదండపురం%-%బింగి దొడ్డి పాత రహదారి పూర్తిగా దెబ్బతింది. వర్షాలు పడినప్పుడల్లా మట్టి, బురదతో నిండిపోయి రవాణా కష్టాలు పెరుగుతున్నాయి. "మేము పంటలు మార్కెట్‌కి తీసుకెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం రహదారి పునర్నిర్మిస్తే రైతుల కష్టాలు గణనీయంగా తగ్గుతాయి," అని స్థానిక రైతులు బాలరాజు, మల్లికార్జున, నాగేశ్వరరావు తెలిపారు. అభివృద్ధి ద్వారా ద్విగుణ ఫలితం చెరువు పునరుద్ధరణ జరిగితే సాగునీటి విస్తీర్ణం పెరుగుతుంది, భూగర్భజలాలు పుష్కలంగా లభిస్తాయి, పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తగ్గుతుంది, రైతులు రెండుసార్లు పంటలు పండించగలుగుతారు. ప్రభుత్వ దృష్టి కావాలి ప్రాంత ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు ౦ "వీరన్న గట్టు చెరువుకు ప్రత్యేక పథకం కేటాయించాలి. చెరువు కట్ట బలపరచడం, కాలువలు నిర్మించడం, మట్టి తొలగింపు, రహదారి పునర్నిర్మాణం వంటి పనులు చేపడితే వెల్దుర్తి మండలం పచ్చగా మారుతుంది."

**అంశం వివరాలు**

చెరువు పేరు వీరన్న గట్టు చెరువు విస్తీర్ణం 700 ఎకరాలు లబ్ధిదారులు సుమారు 4,000 మంది రైతులు ప్రస్తుత సాగు 1,000 ఎకరాలు తాగునీటి వనరుగా వెల్దుర్తి పట్టణం అభివృద్ధి అవసరం రహదారి, కాలువలు, చెరువు కట్ట పునరుద్ధరణ ముగింపులో వీరన్న గట్టు చెరువు అభివృద్ధి కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు ౦ అది వెల్దుర్తి రైతుల భవిష్యత్తుకు పునాది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారడం ఖాయమని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు.

# సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి







దళిత హక్కుల పోరాట సమితి

ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**బెల్లంపల్లి అక్టోబర్ 14(అఖండ భూమి న్యూస్):** దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ 52 వ ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ ( బీ ఆర్ ) గవాయ్ పై దాడి చెయ్యడానికి సిద్ధపడటం సరి కాదని దాన్ని సనాతనంతో ముడిపెట్టడం దివాలా కోరు రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని కోరుతూ మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా (దళిత హక్కుల పోరాట సమితి) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీధర్ దేవి పోచన్న లు మాట్లాడుతూ...సనాతన ధర్మం పేరిట హింసను ప్రోత్సహస్తే సనాతన ధర్మం కూడా ఒప్పుకోదని,సనాతన ధర్మం పేరిట దాడులు,చంపడాలు,బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయని, సనాతన ధర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.కోట్లాది హిందువులు ఆరాధించే సమ్మక్క సారలమ్మలను కించపరుస్తూ మాట్లాడినహిందూ మతానికి తప్పుడు అర్థం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని,అదే బ్రాహ్మణుడు పై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు.ఒక దళిత బిడ్డ ఉన్నత స్థానంలో కూర్చోవడం సహించలేని ఆధిపత్య కుల దురహంకారమే ఆ రాకేష్ కిషోర్ ను ఉసిగొలిపిందన్న సత్యం అందరికీ అర్థమవుతుందని మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.గవాయి గవారిపై జరిగిన దాడి ప్రపంచ దేశాల ముందు భారత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తికి జరిగిన అవమానం ఈ దేశంలో ఉన్న 140 కోట్ల మంది ప్రజలకు దైవంగా భావించే న్యాయస్థానానికి జరిగిన అన్యాయంగా భావించాల్సిన తరుణమిది..కానీ మనువాదం ముసుగులో చెప్పులతో దాడి చేస్తూ దాన్ని సమర్ధించుకుంటూ వారు పొందుతున్న సునకానందం చూస్తుంటే వాళ్ల అమాయకత్వాన్ని చూస్తుంటే అపహాస్యమేస్తుంది.ఇది న్యాయమూర్తిపై జరిగిన దాడి కాదని రాజ్యాంగంపై,బావ వ్యక్తికరణపై జరిగిన దాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పీ ఎస్ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం తిలక్ అంబేద్కర్,నాయకులు కుంట ప్రకాష్, కామెరా శ్రీనివాస్,రెడ్డి సారయ్య,దేవి కిరణ్ లాల్,సదాలక్ష్మి, మహేష్,సందీప్, రాజేందర్,సంపత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# 5వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ లు విడుదల





మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనా ప్రభుత్వాలు..

ప్రభుత్వ విధానాలకు ఐక్య పోరాటాలతో తగిన బుద్ది చెప్పుదాం

**బెల్లంపల్లి అక్టోబర్ 14(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఐ% ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయు) ఐదవ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ హాల్ నందు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు చెల్లించాలని,మున్సిపల్ కార్మికులకు చెల్లించాల్సిన ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.ఈ రోజు జరిగే రాష్ట్ర మహాసభల ప్రదర్శన బహిరంగ సభకు జిల్లాలోని కార్మికులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్బోజు రమణ దుంపల రంజిత్ కుమార్,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు యాకుబ్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సమ్మక్క శోభ, సిఐటియు మండల కన్వినర్ చల్లూరి దేవదాస్, గోమాస అశోక్,బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షులు దొంతమల్ల భగత్, కార్యదర్శి పి.సుమన్ కోశాధికారి కె .కమల్ ఉపాధ్యక్షులు,శనిగారపు ప్రభాకర్,ఉపాధ్యక్షులు ఈర్స.రాజమౌళి సహాయ కార్యదర్శి పి.వేణు సహాయ దర్శి బి.లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు కాంపల్లి శివకుమార్,ప్రసాద్,నక్క కృష్ణ పి.రాజేష్ సిహెచ్ కిరణ్,వేల్పుల రవి సిహెచ్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు...

# సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ భారతి పెండింగ్ అప్లికేషన్






**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ భారతి పెండింగ్ అప్లికేషన్ డిస్పోజల్ ప్రక్రియ గూర్చి ఆర్డీవో, తహసిల్దార్ ఇతర రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం సమీక్ష నిర్వహించారు.

**ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

అప్లికేషన్ ప్రక్రియలో మిస్సింగ్ సర్వే నంబర్, పెండింగ్ - మ్యుటేషన్- సక్షేషన్ - డిఎస్, ఫీల్డ్ ఎంక్వైరీ, చేంజ్ ఆఫ్ నేమ్ - నేచర్, ఎక్స్టెండ్ కరెక్షన్, నేషన్ ఖాతా, పిఓబి, సాదా బైనమా ఇతరత్రా అప్లికేషన్ లు తహసీల్దార్, ఆర్డీఓ, ఏసి రెవెన్యూ లాగిన్ లో ఉన్న పెండింగ్ అప్లికేషన్ లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాల కబ్జా కాకుండా చూసుకోవాలి. భూ భారతి చట్టం లోని మార్గదర్శకాల ప్రకారమే అప్లికేషన్ డిస్పోసల్ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు.

# మద్యం టెండర్లు స్థానికులే వేయాలి..!!



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నియోజకవర్గం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో, మద్యంషాపులు నిర్వహించాలంటే తన రూల్స్ పాటాయించాల్సిందేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాపారులకు సూచన జారీ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మద్యం దుకాణ టెండర్లపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైన్ షాప్ నిర్వాహకులు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలన్నారు. మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలి. ఇతర మండలాలకు చెందిన వారు మద్యం టెండర్లు వేయరాదని సూచించారు. వైన్ షాపులో ఊరి బయట మాత్రమే ఏర్పాటు చేయాలని ఇండ్ల మధ్యలో వైన్ షాప్ నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.వైన్ షాప్కు అనుబంధంగా పర్మిట్ రూము ఉండవద్దని, ముఖ్యంగా బెల్టు షాపులకు మద్యం అమ్మితే సహించేది లేదని అన్నారు. లాటరీ విధానంలో వైన్ షాపులు దక్కించుకున్న ఓనర్లు సిండికేట్ కాకూడదని మునుగోడు రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ, ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని ఈ రూల్స్ పాటించని వారు టెండర్లు వేయవద్దని నిబంధనలు అతిక్రమించి ఇబ్బందులు పడొద్దని ఆయన ముందస్తుగా సూచించారు. అంతేకాకుండా మండల కేంద్రంలోనే నాలుగైదు దుకాణాలు నడిపించకుండా మూడు నాలుగు గ్రామాలకు ఒకటి చొప్పున దుకాణం ఏర్పాటు చేసేలా చొరవ చూపుతానని చెప్పారు. పేద ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసే మద్యం దుకాణాలను మునుగోడు నియోజకవర్గంలో దశలవారీగా తగ్గించడమే తన లక్ష్యం అని తెలిపారు...

# జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) గరీమ అగ్రవాల్ మంగళవారం






**అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** దౌలతాబాద్ మండలం దొమ్మట గ్రామ పంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. హై స్కూల్ ను సందర్శించి డ్రై డే చేయాలని మరియు ఫాయింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే లింగరాజుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అధికారులకు సూచించారు. దౌల్తాబాద్ కస్తూర్బా హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి కూర్చుని వారు తింటున్న ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని పిల్లలని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించకుంటే చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయులను హెచ్చరించారు. దౌలతాబాద్ %ూఎజ% ను సందర్శించి ఓపి రిజిస్టర్ ను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఎదురైన తక్షణమే స్పందించి వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లింగస్వామి, ఏంపిడివో, తాసిల్దార్, యంఈవో , యంపివో పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్....

నియోజకవర్గాల అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి....



**ఆలేరు అక్టోబర్ 14. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం, గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్యను అభినందించారు. ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి ఉంటూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఆదేశించారు....

# ముమ్మిడివరం బస్టాండ్‌పై దళిత నాయకుల ఆగ్రహం

"ప్రజల హక్కుల కోసం నిరసన కొనసాగిస్తాం"

అంబేద్కర్ యువజన సంఘం

"ప్రైవేటు ప్రయోజనాల కోసం బస్టాండ్‌ను వాడుకోనీయం"




**ముమ్మిడివరం అక్టోబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ముమ్మిడివరం ఆర్‌టీసీ బస్టాండ్ పునరుద్ధరణ కోసం నిరాహార దీక్ష చేస్తున్న చీకురుమెల్లి రవికుమార్కు మద్దతుగా అయినాపురం అంబేద్కర్ యువజన సంఘం బహిరంగంగా మద్దతు ప్రకటించింది. సంఘం అధ్యక్షులు బరకట వరప్రసాద్, సెక్రటరీ నీలం చినబాబు, నాయకులు ఎడ్ల చిట్టిబాబు మాస్టర్, బడుగు రాంబాబు, గూటం నానాజీ, కన్నీటి రాము, వెండి దుర్గాప్రసాద్, కన్నీడి వెంకటరమణ, జంగా నాగేశ్వరరావు, కాశిమూర్తి (డప్పు), జనపల్లి వెంకటేశ్వరరావు, బీర బాలకృష్ణ, దళిత నాయకులు వెండి కృష్ణబాబు తదితరులు దీక్షా స్థలాన్ని సందర్శించి రవికుమార్‌కు మద్దతు తెలిపారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

"ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన ఆర్‌టీసీ బస్టాండ్ స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. ప్రభుత్వం, అధికారులు ఈ అక్రమాలను వెంటనే తొలగించి బస్టాండ్‌ను తిరిగి ప్రజల సేవలోకి తేవాలి. లేకపోతే ఇది విస్తృత ప్రజా ఉద్యమంగా మారుతుంది," ఉద్యమ కార్యచరణ హెచ్చరించారు. అలాగే అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల పక్షాన నిలబడి వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.